


ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:266 బుధవారం 19-11-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## రాష్ట్రంలో కలకలం రేపిన
# మావోయిస్టుల కదలికలు

- మారేడుమిల్లి లో ఆరుగురు హతం
- విజయవాడ నగర నడిబొడ్డున 21 మంది అరెస్ట్
- ఛత్తిస్ ఘడ్ నుండి విజయవాడ కు చేరిన మావోయిస్టులు
- చాకచక్యంగా పట్టుకున్న అక్టోపస్ పోలీసులు

**విజయవాడ, నవంబర్ 18 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** మావోయిస్టు అగ్రనేత మద్వి హిడ్మా ఎన్‌కౌంటర్ వేళ విజయవాడలో మావోయిస్టుల కలకలం రేగింది. కానూరు కొత్త ఆటోనగర్‌లో గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బృందాలు, జిల్లా పోలీసుల తనిఖీలు కొనసాగుతున్నాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చి ఆటోనగర్‌లో ఒక భవనాన్ని మావోయిస్టులు షెల్టర్ జోన్‌గా మార్చుకున్నట్లు సమాచారంతో సోదాలు నిర్వహించారు. మొత్తం 27 మంది మావోయిస్టులు ఇక్కడ ఉన్నట్లు సమాచారం అందింది. భారీగా ఆయుధాలను కూడా డంప్ చేసినట్లు గుర్తించారు. మొత్తం 27 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో అక్టోపస్, గ్రే హౌండ్స్ బలగాలు.. మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వీరిలో 21 మంది మహిళలు, ఆరుగురు పురుషులు ఉన్నట్టు సమాచారం. మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌లో దొరికిన డెయిరీలో వీరి సమాచారం లభించింది. దాని ఆధారంగానే పోలీసులు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. వీరందరికీ ఓ మహిళ షెల్టర్ ఇస్తున్నట్లు తెలిసింది. వీరందరినీ అదుపులోకి తీసుకుని రహస్య ప్రదేశానికి తరలించినట్టు సమాచారం. కాగా.. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం కూంబింగ్ చేస్తున్న నేపథ్యంలో మావోయిస్టులు అడవులను వదిలి నగరంలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది.ఇక.. మంగళవారం ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా మృతి చెందాడు. హిడ్మాతో పాటు మొత్తం ఆరుగురు ఈ ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. ఈ విషయాన్ని ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.


Madvi Hidma@Hidmanna


Madakam Raje @Rajakka


Malla@Mallau


Deve

మృతి చెందిన మావోయిస్టులు

## దేశస్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు
# ప్రత్యేక గుర్తింపు

- కేంద్ర జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ చేతుల మీదుగా జాతీయస్థాయి అవార్డు స్వీకరించిన కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, నవంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి) :** దేశ స్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందింది. జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాల పెంపుతో పాటు జల సంరక్షణలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నేతృత్వంలో అధికారుల పనితీరుకు జాతీయస్థాయిలో అవార్డు లభించింది. మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జాతీయస్థాయి అవార్డు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని కూడా అవార్డు స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. 5502 జల సంరక్షణ పనులు సమర్థవంతంగా చేపట్టినందుకు జాతీయస్థాయిలో అవార్డునీటి సంరక్షణ కార్యక్రమాల్లో విశిష్ట ప్రతిభ కనబర్చిన నెల్లూరు జిల్లాకు దేశ స్థాయిలో జల్ సంచయ్ జన్ భగీదారి 1.0 జాతీయస్థాయి అవార్డు లభించింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసినందుకు, నీటి భద్రతతో కూడిన భవిష్యత్తు కోసం నీటి సంరక్షణ సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యంలో సౌత్ జోన్ లో జిల్లాకు ఈ పురస్కారం లభించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నెల్లూరు జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద ఫారం పాండ్లు 856.. ఇంకుడు గుంటలు 3,495... ఊట చెరువులు 112... చెక్ డ్యామ్లు 166.. డగౌట్ పాండ్లు.. వాటర్ హార్వెస్టింగ్ పాండ్లు 512... రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు 54...రింగ్ ట్రెంచులు 12.. సరిహద్దు కందకాలు 34.. నీటి నిల్వ కందకాలు 14.. చెరువుల పూడికతీత పనులు 247 .. మొత్తం 5,502 భూగర్భ జలాల రీఛార్జ్ పనులు చేపట్టడం ద్వారా ఈ అవార్డును సాధించారు. జల్ సంచయ్ జన్ భగీదారి అంటే ప్రభుత్వ యంత్రాంగం సమష్టిగా పనిచేసి ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, భవిష్య త్తు తరాల కోసం నీటి భద్రతను కాపాడడానికి నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యంగా జరిగిన ఈ కార్యక్రమాల ద్వారా వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్, నీటి కొరత నివారణ, ప్రజల్లో నీటి ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం జరిగింది.

## ప్రభుత్వాసుపత్రుల్లో త్వరలో
# 13 క్రిటికల్ కేర్ బ్లాకులు

- రూ.600 కోట్ల వ్యయంతో మొత్తం 24 సీసీబీల నిర్మాణాలు
- పురోగతిని సమీక్షించిన మంత్రి సత్యకుమార్



**అమరావతి, నవంబర్ 18 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** అత్యవసర వైద్య సేవల కోసం రాష్ట్రంలోని ముఖ్యమైన 24 ప్రభుత్వాసుపత్రుల్లో కొత్తగా 'క్రిటికల్ కేర్ బ్లాకులు' రాబోతున్నాయి. వచ్చే నెలాఖరు నాటికి 13, 2026 ఆగస్టు నాటికి మరో 11 సీసీబీలను వినియోగంలోనికి తెచ్చేందుకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకుంటోంది. వీటి ద్వారా అదనంగా 1,275 పడకలు అందుబాటులోనికి వస్తాయి వీటి నిర్మాణాల పురోగతిని అధికారులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు వివరించారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద రూ.600 కోట్ల వ్యయంతో చేపట్టిన వీటి నిర్మాణాలను దశల వారీగా వచ్చే ఏడాది ఆగస్టులోగా పూర్తిచేయాలని అదికారులను మంత్రి ఆదేశించినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది.

## పత్తి రైతుల సమస్యలపై
# కేంద్రం సానుకూలం

- రంగుమారిన పత్తిని కూడా సిసిఐ ద్వారా కొనాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన మంత్రి అచ్చెన్నాయుడు
- మూడు ప్రధాన అంశాలను కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కు వివరించిన మంత్రి అచ్చెన్న
- రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర టెక్స్టైల్ మంత్రి సానుకూల హామీ
- రైతులకు పూర్తి న్యాయం జరిగే వరకూ చర్యలు - మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి,నవంబర్ 18 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్రంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు గతంలో కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై మంచి పురోగతి జరుగుతోందని వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాల %డ% మత్స్య శాఖల మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. గతంలో లేఖ ద్వారా కేంద్రానికి సూచించిన ఆరు కీలక అంశాలపై ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని మూడు అంశాల అమలు ప్రక్రియను ప్రారంభించింది. దీనివల్ల పత్తి కొనుగోలులో ఏర్పడిన సమస్యలు పరిష్కారం వైపు సాగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు కూడా దశలవారీగా ప్రారంభమయ్యాయని, కొనుగోలు ప్రక్రియ మొదలైందని తెలిపారు. అయితే మోంథా తుఫాన్ ప్రభావంతో పత్తి నాణ్యత సి.సి.ఐ నిర్దేశించిన ప్రమాణాలకు విరుద్ధంగా ఉండటంతో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని, మిగిలిన మూడు అంశాలైన %ూ1, ూ2, ూ%3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు, వాతావరణం కారణంగా తేమ శాతం 12% నుండి 18% వరకు ఉన్న పత్తిని అనుపాత తగ్గింపులతో కొనుగోలు చేయడం, వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధర తగ్గింపులతో కొనుగోలు చేయాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. ఈ అంశాల ప్రాధాన్యతను వివరించి, రైతులకు తక్షణ ప్రయోజనం కలిగేలా చూడాలని అభ్యర్థించినట్లు తెలిపారు. ఈ సమావేశంపై కేంద్ర టెక్స్టైల్ మంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారని, త్వరలో అనుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశముందని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకూ నిరంతరం అనుసరిస్తాం, కేంద్రం నుండి మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేస్తాం అని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 2025%-%26 ఖరీఫ్ సీజన్‌లో 5.39 లక్షల హెక్టార్లలో పత్తి సాగు జరిగి, సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదయ్యే అవకాశం ఉందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులు పండించిన పత్తిని కనీస మద్దతు ధరకు సి.సి.ఐ ద్వారా కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు సంబంధిత జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

## నేడు రెండో విడత అన్నదాత సుఖీభవ

- పిఎం కిసాన్ పథకం నిధుల విడుదల
- రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయనున్న ప్రభుత్వం

**అమరావతి, నవంబర్ 18, (లక్ష్యం ప్రతినిధి) :**

- అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడతగా 46,85,838 రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో రూ.3135 కోట్లు సొమ్మును జమ చేయనున్న ప్రభుత్వం
- ఒక్కో రైతు ఖాతాలో కేంద్రం వాటా రూ.2 వేలు, రాష్ట్ర వాటా రూ.5 వేలు చొప్పున మొత్తం 7 వేలు జమ చేయనున్న ప్రభుత్వం
- రెండు విడతల్లో కలిపి పిఎం కిసాన్- అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ.6309.44 కోట్ల రైతులకు అందించనున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- రెండో విడతలో రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.2342.92 కోట్లు, కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ.792.09 కోట్లు రైతులకు చెల్లింపు
- పిఎం కిసాన్- అన్నదాత సుఖీభవ కింద మొదటి విడతలో ఆగస్టు నెలలో నెలలో రూ.3174 కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- నేడు కమలాపురంలో పిఎం కిసాన్- అన్నదాత సుఖీభవ పథకం కార్యక్రమంలో పాల్గొన నున్న సిఎం చంద్రబాబు
- పుట్టపర్తి పర్యటన అనంతరం మధ్యాహ్నం కమలాపురం వెళ్లి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన నున్న సిఎం
- రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు, కేంద్ర మంత్రులు కార్యక్రమంలో పాల్గోవాలని సూచించిన సిఎం
- 10 వేల పైచిలుకు రైతు సేవా కేంద్రాల్లో నిధుల విడుదల కార్యక్రమాన్ని లైవ్ టెలి కాస్ట్ చేసేలా చర్యలు
- రైతుల ఖాతాల్లో నిధుల విడుదల మాత్రమే కాకుండా...వ్యవసాయరంగంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరించేలా కార్యక్రమాన్ని రూపొందించాలని సిఎం సూచన
- అగ్రిటెక్, డిమాండ్ ఉన్న పంటల సాగు, మార్కెటింగ్ సౌకర్యం పెంపు, పకృతి సేద్యం, భూసార పరీక్షలు, పంట ఉత్పత్తులకు ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా అధిక ధర వచ్చేలా చేయడం వంటి అంశాలపై రైతాంగానికి అవగాహన కలిగించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా
# ధాన్యం కొనుగోళ్లు

- ఇప్పటి వరకు 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- గత ఏడాదితో పోలిస్తే 30 శాతం అదనం
- 560 కోట్ల 48 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ
- రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ, నవంబర్ 18 (లక్ష్యం ప్రతినిధి) :** రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా 32,793 మంది రైతుల నుండి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసి దాదాపు రూ. 560 కోట్ల రైతుల ఖాతాల్లో జమ చేశామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ రూరల్ లోని కానూరు సివిల్ సప్లైస్ భవన్ లో మంగళవారం ధాన్యం కొనుగోళ్లపై ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతులు మాపై ఉంచిన నమ్మకం, భరోసా తో నిజాయితీగా, పారదర్శకంగా ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేస్తున్నామన్నారు. రైతులు ఆశించిన మేరకు క్షేత్ర స్థాయిలో దాదాపు 16,000 మంది సిబ్బంది ఇందుకు కృషి చేస్తూ జిల్లా స్థాయిలో కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతరం కొనగోళ్ల ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. దీనిలో భాగంగా నేటి వరకు 32,793 మంది రైతుల నుండి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసి రూ. 560 కోట్ల 40 లక్షలు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఇది గత సంవత్సరంతో పోల్చితే 30% అదనంగా పెరిగిందన్నారు. గత ఏడాది ఇదే రోజున 1,81,885 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా క్షేత్ర స్థాయిలో కొనుగోళ్ల ప్రక్రియ నిర్వహిస్తూ రైతాంగానికి కనీస మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో కొంతమంది రైతులకి కొన్ని ప్రాంతాల్లో రైస్ మిల్లర్లకు లబ్ధి చేకూర్చేలా గత ప్రభుత్వాలు చేసిన నిర్వాహకాలు అందరికే తెలిసిందేనన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఇప్పటివరకు ధాన్యం అమ్మిన రైతుల సంఖ్య 36% కు పెరిగిందన్నారు. వీరిలో ఎక్కువగా చిన్న సన్నకారు రైతులు ఉన్నారని దాదాపు 6,600 మంది కౌలు రైతులు కూడా సద్వినియోగం చేసుకోగలిగారన్నారు.
గత సంవత్సరం సుమారు రూ. 12 వేల కోట్ల దాకా ధాన్యం కొనుగోలు చేసినప్పుడు 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చెప్పిన మాట నెరవేర్చుతూ రైతుల ఖాతాల్లో నగదు చెల్లిస్తున్నామన్నారు.

# నేడు సత్యసాయి, కడప జిల్లాలకు సీఎం చంద్రబాబు

- శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు హాజరు
- కడప జిల్లా నుంచి అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల
- అన్నదాత సుఖీభవ రెండో విడతలో 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్ల జమ

**అమరావతి, నవంబరు 18 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి నేరుగా మంగళవారం సాయంత్రం పుట్టపర్తికి చేరుకున్న సీఎం రాత్రికి అక్కడే బస చేశారు. ఈరోజు ఉదయం 9.25 నిముషాలకు పుట్టపర్తి విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన స్వాగతం పలకనున్నారు. అక్కడి నుంచి ప్రధాని మోదీతో కలిసి శ్రీసత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు ముఖ్యమంత్రి హాజరవుతారు. ఈ ఉదయం 10 గంటలకు సాయి కుల్వంత్ హాల్లో భగవాన్ శ్రీసత్యసాయి మహా సమాధిని ఇరువురు నేతలు దర్శించుకోనున్నారు. అనంతరం శ్రీసత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించే శతజయంతి ఉత్సవాలకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు హాజరు అవుతారు. ప్రధాని మోదీకి వీడ్కోలు పలికిన అనంతరం 1.15 గంటలకు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రికి సీఎం చేరుకోనున్నారు. స్థానికంగా గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని సందర్శించి అనంతరం రైతులతో సీఎం ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడే ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగిస్తారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం రెండవ విడతలో రూ.7 వేల చొప్పున 46,85,838 మంది రైతుల ఖాతాలకు రూ.3,135 కోట్లను జమ చేయనుంది. ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన మొదటి విడతగా రూ.7 వేలను ప్రభుత్వం జమ చేసింది.ఈరోజు రెండో విడతగా మరో రూ.7 వేల చొప్పున రైతులకు ప్రభుత్వం జమ చేయనుంది. రెండు విడతల్లో మొత్తంగా రూ.6,309.44 కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం రైతులకు కలుగుతోంది. ఈ కార్యక్రమం అనంతరం స్థానిక కేడర్ తో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం బుధవారం రాత్రికి అమరావతికి రానున్నారు.

## డ్రగ్స్ వద్దు బ్రో.....
### నినాదం ప్రతి విద్యార్థి నుండి వినపడాలి




- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం
- డ్రగ్స్ రహిత దేశ, రాష్ట్ర సాధనే లక్ష్యం
-సిఐఐ విశాఖ వేదిక ద్వారా 13లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు, 13 లక్షల ఉద్యోగాల కల్పనగా యంవోయూలు

## ప్రభుత్వాసుపత్రుల్లో త్వరలో

# 13 క్రిటికల్ కేర్ బ్లాకులు



(మొదటిపేజీ తరువాయి )

**బోధనాసుపత్రుల నుంచి ఏరియా ఆసుపత్రుల వరకు..!**

కొవిడ్–19 సమయంలో అత్యవసర వైద్యం రోగులకు అందడంలో సవాళ్లు ఎదురయ్యాయి. ఆ సమయంలో నాన్–కొవిడ్ కేసుల వారికి సరైన వైద్యం అందలేదు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 621 సీసీబీల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. దీని ప్రకారం గుంటూరు మినహా 16 బోధనాసుపత్రులు, తెనాలి, అనకాపల్లి, హిందూపురం జిల్లా అసుపత్రులు (3), నరసరావుపేట, పాలకొండ, భీమవరం, రాయచోటి, చీరాల ఏరియా (5) ఏరియా ఆసుపత్రుల్లో వీటి నిర్మాణాలు జరుగుతున్నాయి.

**ఆగస్టు నాటికి నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రణాళికలు!**

ప్రస్తుతానికి నెల్లూరు, ఒంగోలు బోధనాసుపత్రుల్లోని సీసీబీల నిర్మాణాలు దాదాపుగా పూర్తయ్యాయి. వచ్చే నెలాఖరు నాటికి కడప, కర్నూలు, తిరుపతి, హిందూపురం, అనంతపురం, అనకాపల్లి,రాజమహేంద్రవరం, విశాఖ, శ్రీకాకుళం, విజయవాడ, విజయనగరం, 2026 మార్చి నాటికి తెనాలి జిల్లా ఆసుపత్రి, ఆగస్టు నాటికి చీరాల, పాడేరు, ఏలూరు, మచిలీపట్నం, పాలకొండ, నంధ్యాల, భీమవరం, నరసరావుపేట, రాయచోటి, కాకినాడ ఆసుపత్రుల్లో నిర్మాణాలు పూర్తవుతాయి.

**ఒక్కో 50 పడకల సీసీబీ కోసం రూ.23.75 కోట్లు వ్యయం!**

50 పడకలతో ఏర్పాటయ్యే 22 సీసీబీల్లో ఒక్కొక్క దానికి (పరికరాలు/యంత్రాలతో కలిపి) రూ.23.75 కోట్లు చొప్పున వ్యయంచేస్తున్నారు. 75 పడకలతో ఉన్న నరసరావుపేటలోని ఏరియా ఆసుపత్రిలో సీసీబీ నిర్మాణానికి రూ.36.35 కోట్లు, వంద పడకలతో తెనాలి జిల్లా ఆసుపత్రిలో రూ.44.50 కోట్లతో సీసీబీ ఏర్పాటు కాబోతుంది. ప్రతి ఆసుపత్రిలో సుమారు రూ.7 కోట్లను పరికరాలు/ యంత్రాల కోసం వ్యయం చేస్తున్నారు.

**ఐసీయూ, మినీ ఐసీయూ, ఇతర సౌకర్యాలు**

ప్రతి 50 పడకల సీసీబీలో పది పడకలతో ఒక ఐసీయూ, ఆరు పడకలతో మినీ ఐసీయూ (స్టెప్ డౌన్), 24 ఐసోలేషన్ పడకలతో పాటు విడిగా డయాలసిస్ పడకలు, మెటర్నిటీ పడకలు, క్యాజువాల్టీ వార్డు అందుబాటులోనికి వస్తుంది. గుండె, శ్వాసకోశ సంబంధిత కేసులు, పాయిజన్ కేసులు, డయాలసిస్, మెటర్నల్ అ%శీ%డ్ చైల్డ్ హెల్త్ ఇతర కేసులు ఇక్కడ చూస్తారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ముమ్మరంగా

# ధాన్యం కొనుగోళ్లు

(మొదటిపేజీ తరువాయి )

దేశంలోనే తొలిసారి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ఈసారి ఒక ఛాలెంజ్ గా రైతులకు నగదు చెల్లింపుల విషయాన్ని సవాల్ గా తీసుకుని 48 గంటలు కాస్తా 24 గంటలకే రైతుల ఖాతాలో నగదు జమ చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటివరకు రూ. 560 కోట్ల 48 లక్షల మంది రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే జమ చేయడం జరిగిందన్నారు. దీనికొక ఉదాహరణగా గుంటూరు మండలంలోని పత్తిపాటి సుబ్బారావు అనే రైతు ఆయన ఖాతాలోకి రూ. 2 లక్షల 8 వేల ను 6 గంటల్లోనే జమ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఏలూరు జిల్లా భీమడోలు లో నీలం త్రిమూర్తులు అనే రైతు ఖాతాలోకి 5 గంటల్లోనే జమ చేయడం జరిగిందన్నారు. గోనె సంచుల సమస్య లేకుండా 6 కోట్ల 34 లక్షల గోతాలను రైతు సహాయ కేంద్రాల్లో రైతాంగానికి అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి వాహనానికి జిపిఎస్ డివైస్ ఏర్పాటు చేసి పూర్తి పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో అల్పపీడన తుఫాన్ హెచ్చిరికల నేపధ్యంలో 50 వేల టార్పాలిన్ లు ప్రతి రైతు సహాయ కేంద్రాల్లో జిల్లా స్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. అందులో భాగంగా ఇప్పటివరకు సుమారు 19 వేల టార్పాలిన్ లు రైతు సహాయ కేంద్రాల్లో రైతాంగానికి ఉచితంగా అందించడం జరిగిందన్నారు. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ ద్వారా రైతాంగానికి వాళ్ళు ధాన్యాన్ని ఎక్కడ, ఏ టైమ్ కు, ఏ రోజు, ఏ మిల్లుకి అమ్ముకోవాలనేది వాళ్ళే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించామన్నారు. ఈరోజు వరకు దాదాపు 500 మంది రైతులు ఈ వాట్సాప్ సేవలను సద్వినియోగం చేసుకున్నారన్నారు. 73373 59375 ఈ నెంబర్ కి హాయ్ అని మెసేజ్ పెడితే ప్రాంతం, విస్తీర్ణం, పండిన ధాన్యం వివరాలన్నీ వాట్సాప్ మెసేజ్ లోనే ఆటోమేటిక్ గా వస్తుందన్నారు. ఎక్కడా ఇబ్బంది లేకుండా రైతులు ధాన్యం అమ్ముకోవడానికి ఒక షెడ్యూల్ అనేది ఈ ప్రక్రియ ద్వారా అందించగలుగుతున్నామన్నారు. అదే విధంగా సివిల్ సప్లైస్ కార్పొరేషన్ కార్యాలయంలో 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఇబ్బందులు, సమస్యలు తెలియజేయవచ్చన్నారు. మొట్టమొదటిసారి చరిత్ర సృష్టించబోతున్నామని 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి కూటమి ప్రభుత్వం ఈ సీజన్ లో సిద్ధంగా ఉన్నామన్నారు. ఫైన్ వెరైటీ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, ఫైన్ రకం మధ్యాహ్న భోజన పథకం కోసం, పాఠశాలలకు నాణ్యమైన బియ్యం అందించే విధంగా ఒక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియజేశారు. పాత్రికేయుల సమావేశంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్.. ఎండీ ఎస్. ఢిల్లీ రావు ఉన్నారు.

## పత్తి రైతుల సమస్యలపై

# కేంద్రం సానుకూలం

(మొదటిపేజీ తరువాయి )

అదేవిధంగా ప్రతి కొనుగోలు కేంద్రానికి జిల్లా మార్కెటింగ్ అధికారుల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

రాష్ట్రంలో 11 మార్కెట్ యార్డులతో పాటు 64 జిన్నింగ్ మిల్లులను పత్తి కొనుగోలు కేంద్రాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని 19 జిన్నింగ్ మిల్లుల ద్వారా రూ.56.59 కోట్ల విలువైన 72,240 క్వింటాళ్ల పత్తిని 2,793 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు చెప్పారు. అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ, అధిక తేమ శాతం, కొన్ని జిల్లాల్లో పత్తి తీతలు పూర్తిగా ప్రారంభం కాకపోవడం, అలాగే కొంతమంది రైతులు మొదటి–రెండవ తీత పత్తిని కలిపి విక్రయించాలని ఎదురు చూస్తుండటంతో, అన్ని కేంద్రాలలో కొనుగోలు పూర్తి స్థాయిలో జరుగాలంటే కొంత సమయం పడుతుందని మంత్రి వివరించారు. పత్తి కొనుగోలు కోసం కపాస్ కిసాన్ యాప్, సీఎం యాప్ లలో రైతులు స్లాట్ బుకింగ్ చేసుకునేటప్పుడు గ్రామాలలో పనిచేసే వ్యవసాయ సహాయకులు (%వాూా%) చొరవ తీసుకొని స్లాట్ బుకింగ్ చేయటంలో రైతులకు సహాయం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

## రాష్ట్రంలో కలకలం రేపిన

# మావోయిస్టుల కదలికలు

(మొదటిపేజీ తరువాయి )

**అల్లూరి జిల్లా :**

ఉదయం 6.30 – 7 గంటల మధ్యలో ఎన్‌కౌంటర్ జరిగింది.ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు నక్సల్స్ మరణించారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన నక్సల్స్‌ను పోలీసులు గుర్తించారు. పోలీసులపై హిడ్మా 25 దాడులు చేశాడు.. ఎన్‌కౌంటర్‌లో హిడ్మా ( సెంట్రల్ కమిటీ సభ్యుడు ) మృతి. ఆయనతో పాటు హిడ్మా భార్య మడకం రాజే అలియాస్ రాజక్క మృతి చెందింది. ఎన్‌కౌంటర్‌లో నారాయణ అలియాస్ సురేష్, టెక్ శంకర్, మల్లా, దేవేలు కూడా మృతి. మారేడుమిల్లి నుంచి 5 కి.మీ దూరంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది.మారేడుమిల్లి

– రంపచోడవరం జోన్‌ను మావోయిస్టులు షెల్టర్‌జోన్‌గా భావించారు.గిరిజనులు అభివృద్ధిని కోరుకుంటున్నారు అని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ వెల్లడించారు.విజయవాడలో మావోలు.. భారీగా ఆయుధాల డంప్ స్వాధీనంవిజయవాడలో మావోల అరెస్టుపై సంచలనవిషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కూలీలుగా చెప్పుకుని వారు పెనమలూరులో ఓ భవనాన్ని అద్దెకు తీసుకున్నట్లు సమాచారం. దీన్ని షెల్టర్ జోన్గా మార్చుకుని కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇవాళ ఆక్టోపస్ స్పెషల్ ఆపరేషన్లో పలు ప్రాంతాల్లో 31 మంది మావోలను అరెస్టు చేశారు. ఆటోనగర్ లో ఏర్పాటు చేసుకున్న డంప్లో ఏకే 47 సహా భారీగా డిటోనేటర్లను ఆక్టోపస్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

### ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్టుల డైరీ ఆధారంగా తనిఖీలు

ఏపీలో మావోయిస్టుల కలకలం రేగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడువుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో దొరికిన డైరీ ఆధారంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పోలీసుల సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.ఇప్పటికే విజయవాడలోని కొత్త ఆటోనగర్‌లో దాదాపు 27 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ బిల్డింగ్‌లో ఉన్నట్లు పక్కా సమాచారంతో గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలు, జిల్లా పోలీసులు అక్కడకు చేరుకుని మావోయిస్టులను అదుపులోకి తీసుకుని రహస్య ప్రాంతానికి తరలించారు.ఇప్పుడు తాజాగా కాకినాడ జిల్లాలోనూ ఇద్దరు మావోయిస్టులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌లో దొరికిన డైరీ ఆధారంగా వీరిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే వీరి వివరాలను మాత్రం పోలీసులు గుట్టుగా ఉంచుతున్నారు. మరికాసేపట్లో ఇద్దరు మావోయిస్టులను చూపించే అవకాశం ఉన్నట్లు సమాచారం.అటు ఏలూరులోనూ మావోయిస్టుల కలకలం రేగింది. ఏలూరు గ్రీన్ సిటీలో తలదాచుకున్న మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో అక్కడకు చేరుకున్న పోలీసులు.. దాదాపు 11 మంది మావోలను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గ్రేహౌండ్ పోలీసులు అత్యంత రహస్యంగా ఆపరేషన్ కగార్‌ను నిర్వహించారు. గ్రీన్ సిటీలోని ఒక ఇంటిలో గత వారం రోజులుగా మావోలు తలదాచుకున్నట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని పోలీసులు ఇంకా ధృవీకరించలేదు.

## డ్రగ్స్ వద్దు బ్రో.....

# నినాదం ప్రతి విద్యార్థి నుండి వినపడాలి

(మొదటిపేజీ తరువాయి )

– రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి

**విజయవాడ, నవంబర్ 18 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడం లో భాగంగా కేంద్ర సామాజిక న్యాయ సంఘం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో చేపట్టిన "నశాముక్త భారత్ అభియాన్" కార్యక్రమం విజయవంతంగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమం, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక దేవయ్య ఆడిటోరియం లో అవగాహనా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమం, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి మరియు విజయవాడ తూర్పు శాసనసభ సభ్యులు గద్దె రామ్మోహన్ రావు, ఈగల్ ఎస్పి కేఎస్ నగేష్ తదితరులు హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమం, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసై భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదు అనే సంకల్పంతో ఈగిల్ అనే ఒక నూతన వ్యవస్థని రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈగిల్ అంటే ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్ అని, ఈ వ్యవస్థ నార్కోటిక్స్ మరియు గంజాయి వంటి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టడానికి పోలీస్, ఎక్సైజ్, విద్యా శాఖ మరియు నశాముక్త డి అడిక్షన్ వంటి విభాగాలను ఒకటిగా సమీకృతం చేసి ఈ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వ్యవస్థ మత్తు పదార్థాలు ఉత్తరాంధ్రలో అధికంగా సాగుచేసే ప్రాంతాలను డ్రోన్స్ ద్వారా గుర్తించి గంజాయి పంటని నిర్వీర్యం చేయడం జరిగిందని, రాష్ట్రంలో దాదాపుగా గంజాయి పంటని పండించే వారికీ అవగాహన కల్పించి వారికీ ప్రత్యామ్నాయ పంటలు పండించే విధంగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు.అంతే కాకుండా మన చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి మొక్కలు పెంచుతున్నట్లయితే తక్షణమే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, సమాచారం ఇచ్చినందుకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందజేస్తుందని తెలిపారు. గంజాయిని లిక్విడ్, చాక్లెట్ , సిగరెట్ రూపాలలో తరలిస్తున్నారని విద్యాసంస్థల పరిసరాలలో మాదక ద్రవ్యాలను గుర్తించి వాటిని సరఫరా చేసిన వారికీ కఠిన శిక్షలు అమలయ్యేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం మాదక ద్రవ్యాల నివారణకు తీవ్రంగా కృషి చేస్తున్నదని, పోలీసులు మాత్రమే కాకుండా పోలీస్ జాగిలాలకు కూడా ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చి టన్నుల కొలది నార్కోటిక్ డ్రగ్స్ ని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఈ నశాముక్త భారత్ అభియాన్ ద్వారా అవగాహన కల్పించడంతో పాటు వీటికి బానిసైనటువంటి వాళ్లకి డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ లను ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసిందని ఎవరైతే మత్తు పదార్థాలకి చివరికి ఆల్కహాల్ కి బానిసలువుతారో వారిని అందులో అడ్మిట్ చేసి వాళ్లకి కౌన్సిలింగ్ ట్రీట్మెంట్ ఇచ్చి సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, అంతే కాకుండా జైల్లో కూడా నేర ప్రవృత్తి కలిగి ఎవరైతే డ్రగ్ ఎబ్యూజ్ చేస్తున్నటువంటి వాళ్ళను కూడా మార్చాలనే ఉద్దేశంతో మొట్టమొదటిగా మన రాష్ట్రంలోనే నాలుగు డి అడిక్షన్ సెంటర్లని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈరోజు యువత చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని, మాదక ద్రవ్యాలకు బానిసైన తర్వాత సమాజంలో తోటి విద్యార్థులే చిన్న చూపు చూస్తారని, కుటుంబ సభ్యుల తిరస్కారానికి కూడా గురి కావాల్సిన పరిస్థితి వస్తుందని కాబట్టి విద్యార్థులు తమ కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడెలా ఉండాలని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంది ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని విద్యార్థులకు సూచించారు., ఈరోజు నశాముక్త భారత్ అభియాన్ ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేసారు.అనంతరం విజయవాడ తూర్పు శాసన సభ సభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ యువత శక్తి నిర్వీర్యం కాకుండా మాదక ద్రవ్యాల నుండి భవిష్యత్తు తరాలను కాపాడాలనే ఉద్దేశ్యంతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నశాముక్త భారత్ అభియాన్ అవగాహన సదస్సులో పాలు పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. నేడు ప్రపంచ పటంలో భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా అగ్రస్థానంలో నిలబడటానికి కారణం మన ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు.ఈ కార్యక్రమానికి డిసేబుల్డ్ అండ్ నశాముక్త భారత్ అభియాన్ డైరెక్టర్ రవి ప్రకాష్ రెడ్డి, నశాముక్త భారత్ స్టేట్ లెవెల్ కోఆర్డినేటర్ ఉమా రాజ్ మరియు రాష్ట్ర సాంఘిక సంక్షేమం, విభిన్న ప్రతిభావంతుల విభాగ అధికారులు మరియు పలు విద్యాసంస్థల నుండి విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## డ్రగ్స్ వద్దు... భవిష్యత్ ముద్దు...

### కేంద్ర సామాజిక న్యాయ సంఘం ఆధ్వర్యంలో నశాముక్త భారత్ అభియాన్ కార్యక్రమం దృశ్యమాలిక...



# మానసిక ఆరోగ్యం మెరుగుపడాలంటే

## క్రీడలు తప్పనిసరి :కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల నవంబర్ 18(లక్ష్యం న్యూస్)**

విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం మెరుగుపడాలంటే తప్పనిసరిగా క్రీడలు నిర్వహిస్తూ, తరగతి గదులలో సమానత్వం పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. మానసిక ఆరోగ్యంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది.విద్యార్థుల్లో సమానత్వం, ఐక్యతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. భవిష్యత్తు సమాజ నిర్మాణం తరగతి గదులలోనే ప్రారంభమవుతుందనే విషయాలను అధికారులు గుర్తించాలన్నారు. విద్యార్థులను చిన్నచూపు చూడరాదన్నారు. భేదాభిప్రాయాలకు తావులేకుండా ప్రతి విద్యార్థితో ఉపాధ్యాయులు చక్కగా ప్రవర్తించాలన్నారు. 6.7 శాతం విద్యాసంస్థల్లోనే ఆత్మహత్యల కేసులు నమోదవుతున్నాయని వివరించారు. రేపటి భావి భారత పౌరులను చక్కగా బాధ్యత అధికారులపై ఉందన్నారు. విద్యార్థుల్లో మానసిక స్థితి మెరుగుపరచాలని, మానసికస్థైర్యాన్ని వృత్తి చేయాలన్నారు. ఇందు కొరకు పాఠశాల, కళాశాల, కోచింగ్ సెంటర్లలో వందమంది విద్యార్థులు దాటితే తప్పనిసరిగా ఒక సైకియార్టిస్ట్ ఉండాలన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ నైతిక విలువలను పెంపొందించాలన్నారు. మానసిక ఆరోగ్యంపై కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టాలు, పాటించాల్సిన నిబంధనలపై ప్రతి విద్యా సంస్థకు వాటి ప్రతులను పంపాలన్నారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్ పూర్తిగా అరికట్టాలన్నారు. ప్రతి విద్యార్థి సంస్థలో ఫిర్యాదుల విధిగా ఉంచాలని, ప్రతి రెండవ సోమవారం నాలుగవ సోమవారం వాటిని అధికారులు తెరిచి చూడాలన్నారు. విద్యార్థుల నుంచి ఫిర్యాదులు వస్తే వాటిపై తక్షణమే స్పందించి, చర్యలు తీసుకోవాలన్నారు.మానసిక ఒత్తిడికి గురయ్యే విద్యార్థులు, ఆత్మహత్య ఆలోచన వచ్చే విద్యార్థుల కొరకు ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ 14416 టెలిమానస్ ను ఏర్పాటు చేసిందని కలెక్టర్ చెప్పారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులు ఎవరైనా ఈ నెంబర్ కు కాల్ చేయవచ్చన్నారు. 24 గంటల పాటు టెలి మానస్ పనిచేస్తుందన్నారు. జిల్లాలోని 19 డిగ్రీ కళాశాలలు, 184 జూనియర్ కళాశాలలు, ఇతర విద్యాసంస్థలలోనూ వీటిని నోటీస్ బోర్డ్ లో ఉంచాలన్నారు. విద్యార్థులకు ఉచితంగా ఈ సేవలు ఏ సమయంలోనైనా అందుబాటులో ఉన్నాయని అవగాహన కల్పించాలన్నారు. డిసెంబర్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. కర్మ యోగి ద్వారా ఆన్ లైన్ తరగతులు వినేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. అవగాహన కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయా లేదా మండల విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. విద్యార్థుల్లో మానసికస్థైర్యాన్ని పెంపొందించడానికి ఉపాధ్యాయులు ఒక గంట సామాజిక అంశాలపై అవగాహన కల్పించేలా అధికారుల చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ జుబేర్, కమిటీలోని అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జిని

# చట్టబద్ధంగా ,శాస్త్రీయంగా నిర్మించండి

గుంటూరు నవంబర్ 18( లక్ష్యం న్యూస్) .నిబంధనలకు విరుద్ధంగా, ప్రజాకాంక్షలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న నిర్మిస్తున్న శంకర విలాస్ ఓవర్ బ్రిడ్జిని ,భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని ,బ్రిడ్జి పరిరక్షణ జేఏసీ చైర్మన్ బెల్లంకొండ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం అరండల్ పేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ నేత భారవి ,అరండల్ పేట, బ్రాడీపేట షాప్ ఓనర్స్ అండ్ షాప్ కీపర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణానికి 2016 లోనే 160 కోట్ల రూపాయల వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేశారన్నారు. అలాగే హిందూ కళాశాల నుండి లాడ్జి సెంటర్ వరకు ఐకానిక్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి ,ఆర్ యు బి ల నిర్మాణానికి నాడు ప్రతిపాదనలు సిద్ధం చేశార న్నారు .అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో ,అప్పటి ఎంపీ గల్లా జయదేవ్ ఆధ్వర్యంలో ఈ ప్రతిపాదనలను కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. అయితే నేటి అదే తెలుగుదేశం ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, బ్రిడ్జి నిర్మాణాన్నిపదేళ్ల తర్వాత కుదించార న్నారు ఈ విషయాన్ని విస్మరించి, ఉద్దేశపూర్వకంగా ప్రజలను పక్కగా పట్టిస్త్న.కేవలం 98 కోట్లతో ఏసీ కళాశాల నుండి అరండల్ పేట 9వ లైన్ కు మాత్రమే నిర్మాణాన్ని పరిమితం చేశారన్నారు. అలాగే బ్రిడ్జి కింద ఆర్ యు బి నిర్మాణానికి మంగళం పాడారన్నారు. దాంతోపాటు ఇరువైపులా షాపుల కోల్పోయే వారికి ,చట్ట విరుద్ధంగా వ్యవహరించి,అరకొర పరిహారంతో వారిని ఇబ్బంది పెట్టడం తగదన్నారు. ఈపట్టికైనా 10 లక్షల ప్రజలభవిష్యత్తు అవసరాల దృష్ట్యా ,శంకర విలాస్ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ఫోర్ ఇన్ ఫోర్ లైన్స్ఐకానిక్ బ్రిడ్జిగా నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. అలాగే




నిబంధనల ప్రకారం కోర్టుకు వెళ్లిన షాపు యజమానులకు న్యాయబద్ధమైన పరిహారం అందించాలన్నారు. ఇదే విషయాన్ని కోరితే జేఏసీ పై నగరపాలకులు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారని ,ప్రజలను మభ్యపెడుతున్నారని శ్రీనివాసరావు ఆరోపించారు. లాయర్లు తమ ఫీజుల కోసం మాత్రమే బ్రిడ్జి నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారంటూ వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. బ్రిడ్జి నిర్మాణాన్ని ,వ్యయాన్ని సగం తగ్గించి ప్రజలను మభ్యపెట్టడం పాలకులకు తగదని విమర్శించారు. ఈపట్టికైనా ప్రభుత్వ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ విజినరీ ని దృష్టిలో పెట్టుకుని, ఆలోచించి భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా 160 కోట్ల రూపాయల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణాన్ని తిరిగి చేపట్టాలని, షాపులు కోల్పోయే వారికి అలాగే, ఉపాధి కోల్పోయే వారికి న్యాయబద్ధమైన పరిహారం ఇచ్చి బ్రిడ్జి నిర్మాణానికి మార్గం సుగమం చేసుకోవాలని శ్రీనివాసరావు, భారవి, అరండల్ పేట బ్రాడీపేట షాపు ఓనర్స్ అండ్ షాప్ కీపర్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు సూచించారు. ఉపేక్షిస్తే తమ న్యాయ పోరాటం సాగుతుందని,ప్రస్తుత బ్రిడ్జి నిర్మాణంతో ప్రజలు పడే అవస్థలను వారికి తెలియజేస్తామని ,ఆర్ యు బి నిర్మాణం లేకుండా చేపట్టే ఓవర్ బ్రిడ్జి తో భవిష్యత్తులో కష్టాలు తప్పవనే విషయాన్ని వారికి తెలియజేస్తామని, వారు వివరించారు.

# విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు.





**తెనాలి నవంబర్18(లక్ష్యంన్యూస్)**

గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ పుస్తక పఠనాన్ని ప్రోత్సహించేలా గ్రంథాలయ ఉద్యమకారులు సేవలను స్మరిస్తూ నిర్వహిస్తున్న58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఐదవరోజు, మంగళవారం తెనాలి మున్సిపల్ కమిషనర్ జాగారపు రామ అప్పలనాయుడు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మార్కులు, ర్యాంకులు అంటూ అటు తల్లిదండ్రులు ఇటు పాఠశాల యాజమాన్యాలు ఒత్తిడికి గురిచేస్తున్న ఈ రోజుల్లో విద్యార్థులు ప్రతి విషయాన్ని అర్థం చేసుకుని చదివితే అది ఎప్పటికీ మనకి గుర్తుండిపోతుంది అన్నారు ఇంకా చిన్న చిన్న కథలతో పాటుగా నీతి పుస్తకాలు, కామిక్స్ పుస్తకాలు చదవాలన్నారు.గ్రంథాలయం సందర్శించి మహనీయుల జీవిత చరిత్రలు చదవడం వల్ల ఆలోచన ధోరణి పెరుగుతుందని , ఎక్కువగా పుస్తకాలు చదివే అలవాటు ప్రతి విద్యార్థి కలిగి ఉండాలన్నారు. మొబైల్ ఫోన్ల వాడకం తగ్గించి పుస్తక పఠనం వైపు పిల్లల ఆకర్షించేలా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మున్సిపల్ శాఖవారు విధించే పన్నులలో గ్రంథాలయ సేవలు మరియు అభివృద్ధి కోసం టాక్స్ ఉంటుందని , ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలు ఉపయోగించుకోవాలని సూచించారు. మహిళా సాధికారత దిశగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయుటకు త్వరలోనే ఈ మహిళా గ్రంథాలయంలో వర్క్ షాప్ నిర్వహించబోతున్నట్లు తెలిపారు ఈ అవకాశం పట్టణం లోని ఎక్కువ మంది మహిళలు ఉపయోగించుకోవాలని సూచించారు.. ఇంకా ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఈ ఎల్వి అప్పారావు, గ్రంథాలయ అభివృద్ధి సంఘం కార్యదర్శి,, స్వరలయ వేదిక వ్యవస్థాపకులు సాయి లక్కరాజు, తెనాలి పట్టణ ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి , గ్రంథాలయ అధికారిణి కడియాల సుజాత మాట్లాడుతూ విద్యార్థులు తరచూ గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలు ఎక్కువగా చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై డ్రాయింగ్ పోటీలు ఆర్ట్ టీచర్స్ అలపర్తి వెంకటేశ్వరరావు, బెల్లంకొండ వెంకట్, మస్తాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో చల్లగాలి శ్రీదేవి , తన్నీరు శివ శంకర్, మెప్మా సీఎం ఏం విజయలక్ష్మి , హరికిషన్ , విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## యర్రబాలెం గ్రామంలో

## కుటుంబ కలహాల నేపథ్యంలో వివాహిత హత్య .

మంగళగిరి నవంబర్ 18 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి మృతురాలు, కిలిమి లక్ష్మి పార్వతి, వయస్సు 29, మచిలీపట్నం నివాసి, ఐదు సంవత్సరాల క్రితం శంకర్ రెడ్డిని వివాహం చేసుకున్నారు. వైవాహిక కలహాల కారణంగా వారిద్దరూ విడిపోయారు. ఆ తర్వాత, మృతురాలు చిన్నకాకాని గ్రామానికి చెందిన వ్యక్తి తో అక్రమ సంబంధం కలిగి ఉంది, మరియు వారిద్దరూ మంగళగిరి రూరల్, యర్రబాలెం గ్రామంలో నివసిస్తున్నారు. ఈరోజు మధ్యాహ్నం 3:50 గంటల ప్రాంతంలో, నిందితుడు, ఆమె భర్త కిలిమి శంకర్ రెడ్డి, వయస్సు 34, యర్రబాలెం వచ్చి తన భార్య ఇంటిలోకి ప్రవేశించి ఆమెపై దాడి చేశాడు. మృతురాలు అరుస్తూ ఏడుస్తూ పక్కింటికి పరుగెత్తింది. నిందితుడు ఆమెను వెంబడించి, లోపల నుండి తలుపు గడియ పెట్టి, గొంతు నులిమి హత్య చేశాడు. నిందితుడి కోసం గాలిస్తున్నాము.

# రంగస్థలి సర్వసభ సభ్య సమావేశం

## - నరసరావుపేట రంగస్థలి 46వ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

**నరసరావుపేట నవంబర్ 18 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట రంగస్థలి 46వ వార్షికోత్సవము మరియు 25వ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు 2026 ఫిబ్రవరి 27, 28 మరియు మార్చి 1వ తేదీలలో స్థానిక భువనచంద్ర టౌన్ హాల్ నందు నిర్వహించాలని సోమవారం అనగా 17.11.25న జరిగిన రంగస్థలి సర్వసభ సభ్య సమావేశంలో తీర్మానించడం జరిగింది గత 45 సంవత్సరాలుగా రంగస్థలి ని ప్రోత్సహిస్తున్న దాతలు ప్రేక్షకులు మరియు శ్రేయోభిలాషులు ఈ వార్షికోత్సవానికి కూడా సహకారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. సమావేశానికి అధ్యక్షులు షేక్ మహబూబ్ సుభాని అధ్యక్షత వహించారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి బోస్ నల్లపాటి, కోశాధికారి సూరిబాబు, అధ్యక్షులు కిలారు.వెంకట్రావు, ఉపాధ్యక్షులు ఐ మస్తాన్రావు, ప్రసన్నకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి ఏఏ మధు కుమార్, సంయుక్త కార్యదర్శి డి శ్రీనివాస్, సలహా సంఘం అధ్యక్షులు ఎండిఎస్ పాషా, సభ్యులు బాజీ, ఫైనాన్స్ కమిటీ చైర్మన్ కపలవాయి విజయ్ కుమార్, కన్వీనర్ షేక్ బాజాన్, కార్యవర్గ సభ్యులు,సిహెచ్ పుల్లారావు,షేక్ అమిర్ భాష,ఎం రవి, సిహెచ్ కొండ,తదితరులు పాల్గొన్నారు

# అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు...!





- మండల పరిధిలో మాత్రమే ఇసుక తరలింపు
- అనుమతి తప్పనిసరి
- తహసిల్దార్ సిద్ధార్థ్, ఎస్సై కోటేశ్వరరావు

**కొల్లిపర నవంబర్ 18 (లక్ష్యం న్యూస్)**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం ద్వారా ఇసుక తరలించే క్రమంలో అక్రమాలకు పాల్పడితే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ జి. సిద్ధార్థ్, ఎస్ఐ పి.కోటేశ్వరరావు హెచ్చరించారు. మండల పరిధిలో మున్నంగి ఉచిత ఇసుక రీచ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత ఇసుక విధానం కేవలం మండల పరిధి మాత్రమే అని, ఇసుక అవసరమైన వినియోగదారులు స్వయంగా ఆయా గ్రామాలలోని పంచాయతీ కార్యదర్శికి సరైన ధృవ పత్రాలతో ఆర్జీ పెట్టుకున్న వెంటనే పంచాయతీ, సచివాలయం సిబ్బంది స్వయంగా వారు ఇంటికి వచ్చి తనిఖీ చేసి ఎంత మేరకు అవసరం ఉంటుంది అన్న అంశాలతో ధృవీకరించి పత్రం అందజేస్తారు. ఆ ధృవపత్రంతో తహసిల్దార్ కార్యాలయం కు వస్తే అనుమతి పత్రం అందజేయడం జరుగుతుంది. తదుపరి వినియోగదారుడు అతనికి సంబంధించిన ట్రాక్టర్ ద్వారా అక్కడ ఉన్న రెవెన్యూ పోలీస్ సిబ్బందికి అనుమతి పత్రం అందజేసి నదిలో ఇసుక లోడింగ్ చేసుకుని వెళ్లాలన్నారు. ఇలా ఇసుక తీసుకెళ్లే సమయంలో వారి ధృవపత్రంలో ఉన్న విధంగా కాకుండా ఇతర ప్రాంతాలకు తరలించిన, అమ్మకాలు చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# అంతర్గత ప్రతిభకు ప్రతీక క్విజ్ పోటీలు

## : శ్రీ శక్తి పై నేడు సదస్సు





**(లక్ష్యం న్యూస్)**

విద్యార్థుల్లో దా,గి ఉన్న అంతర్గత శక్తి యుక్తులను వెలికి తీసేందుకు క్విజ్ ,డిబేటింగ్, వ్యాసరచన వంటి విద్య పోటీలు దోహదపడతాయని, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంక దారి సుబ్బరత్నమ్మ అన్నారు. మంగళవారం అరండల్ పేట జిల్లా కేంద్ర గ్రంథాలయంలో క్విజ్ పోటీలు జరిగాయి. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో హై స్కూల్విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల జట్లు పాల్గొన్నాయి. ఓల్డ్ లైబ్రరీ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుర్రం మురళీమోహన్ , పోటీలను నిర్వహించారు .వీడియో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ కార్యక్రమం విజ్ఞానదాయకంగా సాగింది. శుభ రత్నమ్మ ఆధ్వర్యంలోఒక ప్రశ్న జవాబుతో కూడిన నాలుగు అంశాలతో ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. రాజ్యాంగం ,హక్కులు, ఆర్టికల్స్ ,విధులు పర్యావరణం, దేశ పరిపాలన, పాలకుల అధికారాలు ,వివిధ నియామకాలపై క్విజ్ పోటీలు సాగాయి. ఉద్వేగ భరితంగా పోటీలు సాగాయి. ఈ సందర్భంగా సుబ్బరత్నమ్మమాట్లాడారు. విద్యార్థుల్లో అంతర్గత విజ్ఞానం వెలికి తీయడం,జ్ఞాపక శక్తిని, సమయస్ఫూర్తిని అంచనా వేయడం జరుగుతుందన్నారు. అలాగే వివిధ అంశాలపై సంపూర్ణ విజ్ఞానం పొందేందుకు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అన్నారు. యావత్ విద్యార్థులంతా ఈ పోటీలతో పాటు గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొని విజ్ఞానవంతులు కావాలని పిలుపునిచ్చారు. అలాగే బుధవారం శ్రీ శక్తిపై జిల్లా గ్రంథాలయంలో చర్చా కార్యక్రమం జరుగుతుందని అందరూ జయప్రదం చేయాలని శుభ రత్నమ్మ పిలుపునిచ్చారు.ఓల్డ్ లైబ్రరీ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుర్రం మురళీమోహన్ మాట్లాడారు. క్విజ్ వంటి పోటీల ద్వారా విజ్ఞానం పెంపొందించుకొనివిద్యార్థులు,నిరుద్యోగులు పరీక్షార్థులు పోటీ పరీక్షల్లో, ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించి సీట్లు పొందవచ్చు అన్నారు .వివిధ నాలెడ్జను పెంపొందించుకోవడం ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మురళీమోహన్ సూచించారు.దాంతోపాటు ప్రభుత్వ ఉద్యోగాలను కైవసం చేసుకోవచ్చన్నారు

# అటిజం సెంటర్ల ఏర్పాటుకై పరిశీలన




పాఠశాల గదులను పరిశీలిస్తున్న అటిజం సెంటర్ల ఏర్పాటు బృందం

**చీరాల నవంబరు 18 (లక్ష్యం న్యూస్)**

రాష్ట్రవ్యాప్తంగా త్వరలో నెలకొల్పనున్న అటిజం సెంటర్ల ఏర్పాటులో భాగంగా మంగళవారం ప్రత్యేక అధికారుల బృందం చీరాల మండలం ఈపురుపాలెం జడ్పీ గర్ల్స్ హైస్కూల్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పాఠశాల తరగతి గదులను ప్రాంగణాన్ని పరిసరాలను చూసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆటిజం సెంటర్ల ఏర్పాటు ప్రత్యేక అధికారి, సలహాదారులు రామ్ కమల్ మాట్లాడుతూ పాఠశాల ప్రాంగణం పరిసరాలు భవనాలు సంతృప్తికరంగా ఉన్నాయన్న భావాన్ని వ్యక్తం చేశారు. వీరి వెంట జిల్లా ఈ.ఈ నాగజ్యోతి, రాష్ట్ర సహాయక ఐ.ఈ మల్లికార్జున, జిల్లా ఐ. ఈ కోఆర్డినేటర్ జోష్న, మండల విద్యాశాఖ అధికారిణి పి. సుధారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హనోరా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు ఛిద్రం .... ప్రయాణం దుర్లభం

- తరతరాలుగా తీరని కష్టం
- దశాబ్దాల విన్నపాలన్నీ బుట్ట దాఖలు
- పాలకులు మారిన తప్పని పాట్లు
- అధికారులకూ పట్టని గ్రామస్తుల ఇక్కట్లు
- ఆపద, అనారోగ్యాల, సమయంలో నరకయాతన అనుభవిస్తున్న ఆ యా గ్రామాల ప్రజానీకం



ఇవి రోడ్లంటే నమ్మాల్సిందే మరి.. చిన్నగంజాం మండలం పెదపాలెం కుంకుడుచెట్ల పాలెం, మధ్య రోడ్ల దుస్థితి.

బాపట్ల, పర్చూరు, చినగంజాం, నవంబరు 18 (లక్ష్యం న్యూస్)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలిసారిగా ఒక పబ్లిక్ మీటింగ్ పెట్టిన మండలమది... ఒక ఎమ్మెల్యే వరుసుగా మూడుసార్లు విజయ దుందుభి మోగించిన నియోజకవర్గమది...

అయినప్పటికీ ఆ మండలంలో కొన్ని గ్రామాలకు రోడ్లుఉన్నా అవి పూర్తిగా శిథిలమై.. ఛిద్రమై.. ఇదిరోడ్డు అనే ఆనవాళ్లు లేకుండా ఉన్నాయంటే నమ్మాల్సిందే మరి...

ఆయా గ్రామస్తులకు ఎటువంటి ఆపద వచ్చినా... అత్యవసర అనారోగ్య సమస్యలు ఎదురైనా, గర్భిణులకు ప్రసవ సమయం ఆసన్నమై పురిటి నొప్పులు వచ్చినా అంబులెన్స్ వెళ్లేందుకు వెసులుబాటు లేని రోడ్లవి..

ఇంతకీ ఈ గ్రామాలు ఏవంటే, చిన్నగంజాం మండలం, కుంకుడు చెట్ల పాలెం, గొల్లపాలెం, పెద్దపల్లి పాలెం, పరమట పాలెం, తూర్పు పాలెం బాపయ్య నగరు, పెదపాలెంలు. మండల పరిధిలోని తీర ప్రాంత సమీప గ్రామాలైన కొన్ని గ్రామాలకు ఒక మాదిరి రోడ్లు ఉన్నాయి. పెదపాలెం వెళ్లేందుకు రోడ్డు అంతంత మాత్రమే ఉంటుంది. పెదపాలెం నుండి కుంకుడు చెట్ల పాలెం, ఆపై గ్రామాలకు వెళ్లేందుకు రోడ్లు లేవనే చెప్పాలి, ఎటువంటి వాహనాలు వెళ్లేందుకు సాధ్యం కాదు. ద్విచక్ర వాహనాలు మాత్రం అష్ట కష్టాలు పడి ఆ యా గ్రామాలకు చేరుకో గలవు. అటువంటి రోడ్లపైనే ఆయా గ్రామాలకు చెందిన నాలుగువేల మందికి పైగా ప్రజానీకం అష్ట కష్టాలు పడుతూ తరతరాలుగా ప్రయాణిస్తున్నారనేదినిర్వివాదాంశం. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆయా గ్రామాలకు కనీసం రోడ్లులేని, రవాణా సౌకర్యంలేని దయనీయమైన స్థితిలో ఆ గ్రామాల ప్రజలు జీవనం సాగిస్తున్నారు. సరియైన రోడ్లు లేక సమయానికి వైద్యశాలలకు చేరుకోలేక ఎందరో గర్భిణులకు గర్భస్రావాలైన విషాదకర సంఘటనలు ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే వైద్య సదుపాయం సమయానికి అందుకోలేక, మృత్యువాత పడ్డ అభాగ్య గ్రామస్తులు లేకపోలేదు. వర్షాకాలంలోనేకాక, ప్రకృతి వైపరీత్యాలు తుఫాను, వరదలు లాంటివి సంభవించాయంటే, వారి పరిస్థితి అత్యంత దుర్భరమయం. ఆయా గ్రామాల జీవనం అస్తవ్యస్తం. వారి కడగండ్లను విపులీకరిస్తూ బాధిత గ్రామాల ప్రజలు ఎన్నో పర్యాయాలు ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు ఎన్నెన్నో విన్నపాలు నివేదించినా పట్టించుకునే నాధుడే లేడని వారు వాపోతున్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు వారి మండలానికి వేంచేసి, వారికి కూతవేటు దూరంలో సభ నిర్వహించినప్పటికీ వారి గ్రామాల రోడ్ల వ్యవస్థ బాగుపడలేదని నిరాశగా చెబుతున్నారు. మండల కేంద్రానికి కేవలం ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న తమ గ్రామ రోడ్ల పరిస్థితులు ఇంత దుర్భరంగా ఉంటే కనీసం పరిశీలించేందుకు గానీ, పరామర్శించే అధికారి గానీ, ప్రజా ప్రతినిధి గానీ తొంగి చూడలేదని ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. వారి సమస్య పరిష్కారానికై ఆయా గ్రామస్తులు చెప్పులరిగేలా అధికారుల చుట్టూ తిరిగితే వారు తాపీగా ఇచ్చిన సమాధానం ఏంటంటే పాడైపోయి శిథిలమైన ఆ రోడ్లు మా పరిధిలోవి కావని ఫారెస్ట్ ల్యాండ్ పరిధిలోవంటూ పెదవి విరుస్తున్నారని గ్రామ సర్పంచి సాంబయ్య ఇతర గ్రామస్తులు అంటున్నారు. కేవలం ఒకే ఒక ఫర్లాంగ్ మేర రోడ్డు పూర్తిగా ఛిద్రమై పోవటం మూలాన ఇన్ని గ్రామాలకు రవాణా సౌకర్యం మృగ్యమై మేము అష్ట కష్టాలు పడుతున్నా, అటు అధికారులు గానీ ఇటు ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకొని రవాణ సౌకర్యం పునరుద్ధరించక పోవటం ఎంతో బాధిస్తుందనీ, తమ గోడు ఎవరికి వెళ్ళబోసుకోవాలో తెలియని దిక్కుతోచని పరిస్థితుల్లో తామున్నామనీ మూగగా రోదిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు సమస్యను గుర్తించి దయ చూపించి సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామస్తులంతా నిర్వేదం వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల రోడ్లు ఎప్పుడు బాగుపడతాయో వారి రవాణా సౌకర్యం ఎప్పుడు మెరుగవుతుందో వేచి చూడాల్సిందే...? ఈ సమస్యపై వివరణ కోరేందుకు పంచాయతీరాజ్ అధికారులను లక్ష్యం%శ్రీ% ప్రతినిధి చరవాణి ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా వారు అందుబాటులోకి రాలేదు.

## ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఏలూరులో 'యూనిటీ ఆఫ్ ఇండియా' కార్యక్రమం ఏలూరు ఇండోర్ స్టేడియం, ఏలూరు నిర్వహించినారు




ఏలూరు నవంబర్18 లక్ష్యం ప్రతినిధి:

భారతదేశ ఏకత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఈరోజు అనగా 18.11.2025 వ తేది నాడు ఏలూరు ఇండోర్ స్టేడియంలో 'యూనిటీ ఆఫ్ ఇండియా' (భారతదేశ ఏకత్వం) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ అభిషేక్ గౌడ్, ఐఏఎస్ గారు మరియు ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ ఎన్. సూర్య చంద్రరావు గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

- ఈ కార్యక్రమములో జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రముఖులు, ఎన్ సి సి క్యాడెట్లు వివిధ పాఠశాలలో కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు సుమారు 500 మంది ఇందులో పాల్గొన్నారు.
- ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శ్రీ ఎన్. సూర్య చంద్రరావు గారు సర్దార్ పటేల్ గారి గొప్ప సేవలను గుర్తు చేస్తూ ప్రసంగించారు:

-వల్లభాయ్ పటేల్ గారు 31.10.1875 న గుజరాత్ రాష్ట్రంలో జన్మించారు.

-సర్దార్ బిరుదు స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన నిరుపమాన సేవలను గుర్తించిన మహాత్మా గాంధీ గారు ఆయనకు 'సర్దార్' అనే బిరుదును అంకితం చేసినట్లు తెలిపారు.

- భారతదేశానికి మొదటి ఉప ప్రధాని మరియు హోం మినిస్టర్ గా పనిచేసిన సమయంలో, దాదాపు 562 సంస్థానాలను భారతదేశంలో ఏకతాటిపైకి తీసుకువచ్చి, దేశాన్ని ఏకం చేశారు.

-ఈ అసాధారణ కృషి కారణంగానే ఆయనకు 'ఉక్కు మనిషి' (%×తీశీఅ మీఅ%) అనే మరొక బిరుదు లభించింది.

- భారత దేశంలో సివిల్ సర్వీసెస్ వ్యవస్థాపకులు భారతదేశంలో సమర్థవంతమైన పాలన కోసం ఐఏఎస్ (%×ూూ%), ఐపీఎస్ (%×ూూ%) వంటి ఉన్నత సివిల్ సర్వీసులను ప్రవేశపెట్టిన ఘనత కూడా సర్దార్ వల్లభాయ్ పటేల్ గారికే దక్కుతుంది. ఆయన పేరు మీదే హైదరాబాద్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ స్థాపించబడిందని తెలియ చేసినారు.

-నేటి తరం యువతీ యువకులు, విద్యార్థులు స్వాతంత్ర్య సమరంలో ఆయన నిర్వర్తించిన పాత్రను తెలుసుకుని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని శ్రీ ఎన్ సూర్య చంద్రరావు గారు సూచించారు.

-ఈ కార్యక్రమం లో ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ అభిషేక్ గౌడ్, జిల్లా పరిషత్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు మరియు ఎన్ సీ సీ (%చీజజ%) క్యాండిడేట్లు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతో సర్వేలు వేగవంతం



గుంటూరు, నవంబరు 18(లక్ష్యం న్యూస్)జిల్లాలో ప్రభుత్వ పథకాల సర్వేలకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సచివాలయ ఉద్యోగులను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి ఉపాధి హామీ పథకం, గృహనిర్మాణం, గ్రామ,వార్డు సచివాలయాల సేవలు, రెవెన్యూ అంశాలపై ప్రత్యేక అధికారులు, రెవెన్యూ డివిజన్, మున్సిపల్ కమిషనర్లు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం వేతనదారులకు జాబ్ కార్డులు, ఇకేవైసీకి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలని ఆదేశించారు. ఉఫాధి హామీ పథకం ద్వారా పరిపాలన అనుమతులు మంజూరు చేసిన పంచాయితీ భవనాలు, సీసీరోడ్ల నిర్మాణం, పశువుల దాణా పంట సాగు, ఉద్యాన పంటల సాగు వారం రోజుల్లో ఖచ్చితంగా గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వెంగళాయపాలెం చెరువు తరహా అభివృద్ధికి ఇతర గ్రామాల్లో దీనికి అనుగుణమైన చెరువులను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. పీఎంఏవై గ్రామీణ్ కు డిమాండ్ సర్వేను వేగవంతం చేయటానికి సచివాలయ ఉద్యోగులతో ఎంపీడీవోలు సమావేశం నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్బన్ హౌసింగ్ లే అవుట్ లలో అవసరమైన మౌలిక సౌకర్యాల కల్పన ప్రతిపాదనలు మున్సిపల్ కమిషనర్లు సోమవారం నాటికిఅందించాలన్నారు. ప్రజలు ఇంటివద్ద నుంచే ప్రభుత్వ సర్వీసులు వినియోగించుకునేందుకు వాట్సప్ గవర్నెన్స్ మనమిత్ర యాప్ పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సర్వీస్ లను మన మిత్రా యాప్ ద్వారా తీసుకుంటున్న వారి వివరాలను ఎంపీడీవోలు, తహాశీల్దార్లు సేకరించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించి ఆటో డ్రైవర్ల సేవలో, తల్లికి వందనం నగదు జమ పెండింగ్ ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. సర్వేలలో నిర్లక్ష్యం వహించే సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ అంశాలకు సంబంధించి గ్రామాల్లో జరుగుతున్న రీసర్వేలో జరిగిన మ్యూటేషన్లను సబ్ కలెక్టర్, ఆర్డీవో పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. సరిహద్దు వివాదాలు, విస్తీర్ణం తేడాల పై అధికారులు జారీ చేసిన స్పీకింగ్ ఆర్డర్లను మరోసారి తనిఖీ చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఎపిఎఫ్ఐఆర్ లో రైతుల ఈకైవైసీ వెంటనే పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ అర్జీల పరిష్కారం ముఖ్యంగా పోలాల సర్వేకు సంబందించినవి నిర్దేశించిన ప్రొసిజర్స్ ను తహాశీల్దార్లు, సర్వేయర్లు ఖచ్చితంగా పాటించాలన్నారు. సుమోటోగా కాస్ట్ వెరిఫికేషన్ ను పూర్తి చేయాలని చెప్పారు. ప్రత్తి, ధాన్యం కొనుగోలు సజావుగా కొనసాగేలా మండల ప్రత్యేక అధికారులు, తహాశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా పరిషత్ సీఈఓ వి జ్యోతిబసు, సీపీఓ శేషశ్రీ, జిల్లా పంచాయితీ అధికారి సాయి కుమార్, డ్వామా పీడీ శంకర్, హౌసింగ్ పీడీ ప్రసాదు, పశుసంవర్ధక శాఖ జెడీఏ సత్యనారాయణ, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సాధికారిత అధికారి ప్రసూనా, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ప్రజా ఆందోళన - కులగణన వెంటనే చేపట్టాలని డిమాండ్, పవన్ వ్యాఖ్యల ఖండన




గుంటూరు నవంబర్ 18 (లక్ష్యం న్యూస్ ) దేశవ్యాప్తంగా %బాజ, ్ు, దీజ%, మైనార్టీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, కులగణనతో కూడిన జనగణన వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రజా ఆందోళన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ, మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపీ%-%ఎన్డీఏ ప్రభుత్వం మైనార్టీలు, దళితులు, గిరిజనులు మరియు ఇతర బహుజన వర్గాలపై దాడులు కొనసాగిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య రక్షణ, లౌకిక విలువలను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ప్రజాస్వామ్యవాదిపై ఉందని, మోడీ ప్రభుత్వం చేపడుతున్న విభజన విధానాలను బహిరంగంగా ఖండించాలని పిలుపునిచ్చారు. అనంతరం, లౌకికవాద పార్టీలు అని చెప్పుకునే టిడిపి%-%జనసేన కూడా బీజేపీ అడుగులకు మడుగులేస్తూ రాష్ట్రాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నంలో ఉన్నారని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిప్యూటీ ముఖ్యమంత్రి హోదాలో ఉండి ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా తిరుపతి వెంకటేశ్వర స్వామి గర్భాలయంలో జరిగిన సంఘటనకు సంబంధించిన అవాస్తవ వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. గర్భాలయంలో తగిలిన దెబ్బ రక్తంగా మారి శేషాచలం అడవుల్లో పడుతూ అవి ఎర్రచందనం చెట్లుగా పెరిగారని ఆయన చెప్పడం పూర్తిగా అశాస్త్రీయమని, ప్రజలను అపోహల్లో ముంచే ప్రకటనలని ముప్పాళ్ళ ఘాటుగా ఖండించారు. ఈ కార్యక్రమాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి కోటా మాలాద్రి అధ్యక్షత వహించగా, జిల్లా సహాయ కార్యదర్శులు చిన్ని తిరుపతయ్య, మేడా హనుమంతరావు, నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల సత్యనారాయణ, ముప్పాళ్ళ శివశంకరరావు, రామిశెట్టి ఆదేశ్వర రావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జంగాల చైతన్య, కార్యదర్శి వలి, జిల్లా సమితి సభ్యులు కంచర్ల కాశయ్య, జాలాది జాన్ బాబు, అన్నవరపు ప్రభాకర్, పీవీ జగన్నాథం, విరిగినేని వెంకటేశ్వరరావు, నూతలపాటి చిన్న, సోమేపల్లి వీరాంజనేయులు, ఆకిటి రామచంద్రుడు, కె.విటల్ రెడ్డి, చెవుల పున్నయ్య, సత్యానందం తదితరులు పాల్గొన్నారు. జిల్లా సిపిఐ నాయకులు, కార్యకర్తలుప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఈ ఆందోళనలో పాల్గొన్నారు.

## నషా ముక్త్ భారత్ అభియాన్..

### -విద్యార్థులంతా మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి

### -ఎక్సైజ్ సూపరింటెండెంటు బి.వెంకటేశ్వర్లు





బాపట్ల రూరల్ నవంబర్ 18( లక్ష్యం న్యూస్)

భారత ప్రభుత్వ సామాజిక న్యాయ మరియు సాధికారిత మంత్రిత్వ శాఖ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఉత్తర్వుల మేరకు బాపట్ల జిల్లా దివ్యాంగ, ట్రాన్స్ జెండర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ డిపార్టుమెంట్ వారి ఆధ్వర్యంలో "నషా ముక్త్ భారత్ అభియాన్ "ఐదు సంవత్సరాలు నిండిన సందర్భంగా జాతీయ స్థాయిలో నిర్వహించబడుతున్న "ఈ-ప్లెడ్జ్" కార్యక్రమంలో భాగంగా స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల నందు సమావేశం నిర్వహించారు అన్నారు. విద్యార్థులంతా మత్తు పానీయాలకు దూరంగా ఉండి విద్య మీదనే తమ దృష్టిని కేంద్రీకరించి జీవితంలో ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలని సి.హెచ్.సువార్త -అసిస్టెంట్ డైరెక్టర్ దివ్యాంగ,ట్రాన్స్ జెండర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ డిపార్ట్మెంట్ ఆకాంక్షించారు. ఎక్సైజ్ సూపరింటెండెంటు బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కోరారు. జిల్లా సైన్స్ అధికారి ఎండి సాధిక్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విలువలు,క్రమశిక్షణ తో కూడిన జీవితాన్ని అవలంభిస్తూ మత్తు పదార్థాల నుంచి దూరంగా ఉండాలని కోరారు. బాపట్ల రూరల్ సీఐ కే శ్రీనివాసరావు తమ ప్రసంగంలో మత్తు పదార్థాలు సేవించే వారికి చట్టపరంగా తీసుకొనే చర్యల గురించి తెలియజేశారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ డి. నిరంజన్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులంతా చక్కటి క్రమశిక్షణతో మెలిగి జీవితంలో ఉన్నత శిఖరాన్ని అధిరోహించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ట్రైనర్ మరియు సైకాలజిస్ట్ పీ. అన్వేష్ మాట్లాడుతూ ఇంద్రియ నిగ్రహం మీద పట్టు సాధించడం ద్వారా మత్తు నుండి దూరంగా ఉండవచ్చునని సూచించారు. మరొక ట్రైనర్ యస్ డి.మతీన్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మనిషిని శారీరకంగా,నైతికంగా ,సామాజికంగా, ఆర్థికంగా దిగజారుస్తాయని వాటి బారినపడి జీవితాన్ని నరకమయం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం ప్రతినిధులు దుర్గాప్రసాద్ , సురేష్ పాల్గొన్నారు .బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రమాదేవి ,వెదుళ్ళపల్లి ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ .ఎస్. రజియా పాల్గొన్నారు. చైతన్య కళాంజలి రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ సంస్థ, చిన్నగంజాం వారి ఇంటిగ్రేటెడ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఫర్ అడిక్ట్స్ కేంద్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ డి. నాగూర్ బాష మాట్లాడుతూ తమ రిహాబిలిటేషన్ సెంటర్ నందు మత్తు పదార్థాలకు బానిస అయినటువంటి వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో పూర్తి ఉచితంగా భోజన, వసతి సౌకర్యాలతో వైద్య మరియు మానసిక చికిత్సలను అందించడం ద్వారా ఆ జాడ్యం నుండి విముక్తుల్ని చేసి వారిని సాధారణ వ్యక్తులుగా మార్చటం జరుగుతుందని ఎవరైనా ఈ విధంగా మత్తు పానీయాలకు బానిసలు అయిన వ్యక్తులు ఉంటే వారిని తమ సెంటర్లో చేర్పించవలసిందిగా కోరారు.

## పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయంలో మహిళా గ్రీవెన్స్ డే



గుంటూరు నవంబర్ 18 (లక్ష్యం న్యూస్ ) మంగళవారం అంటే పశ్చిమ నియోజకవర్గానికి ప్రత్యేకమైన రోజు అని, ప్రతి మహిళా తమ సమస్యలను భయపడి కాకుండా ధైర్యంగా చెప్పుకునే వేదిక ఇదే అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. పెన్షన్, పోలీస్ స్టేషన్ సంబంధిత సమస్యలు, హాస్పిటల్ ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, స్థానిక అభివృద్ధి వంటి అనేక విభాగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను విని, వాటికి వీలైనంత త్వరగా పరిష్కారం చూపిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మహిళలు స్వేచ్ఛగా సమస్యలు చెప్పుకునే వాతావరణం ఇవ్వడం మా ధ్యేయమని, ఈరోజు పరిస్థితి ఏమిటంటే పురుషులు కూడా తమ సమస్య చెప్పాలంటే ఒక మహిళను వెంట తెచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీని వలన మహిళల్లో నాయకత్వలక్షణాలుపెరుగుతాయన్నారు. నాయకులు మాత్రమే కాదు, ఇప్పుడు కార్యకర్తలు కూడా నేరుగా వచ్చితమసమస్యలుచెప్పుకుంటున్నారు. ఇది ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మహిళల కళ్లల్లో సంతోషం కనిపించడమే మా లక్ష్యమని, అలాగేనియోజకవర్గంలోని మహిళా నాయకులు వారంతా ప్రజల్లో తిరిగి సమస్యలను సేకరించి, వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం పట్ల మాధవి గారు అభినందనలు తెలిపారు.

# విశాఖ సదస్సు విజయం చంద్రబాబుదే



**గుంటూరు నవంబర్ 18 (లక్ష్యం న్యూస్):**
సీఎం చంద్రబాబు ,మంత్రి లోకేష్ కృషి, చొరవ, సమర్ధతతోనే విశాఖ పెట్టుబడుల సదస్సు విజయవంతమైందని జిల్లా టిడిపి ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, శ్రావణ్ కుమార్, రామాంజనేయులు, మాధవి అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పారిశ్రామిక అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. విదేశాలకు వెళ్లి ,సీఎం చంద్రబాబు ,లోకేష్ చేసిన కృషితో పారిశ్రామికవేత్తలు చూపు ఆంధ్ర ప్రదేశ్ పై పడింది అన్నారు. ఈప్పటి వరకు 13 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రంలోకి ప్రవేశించాయన్నారు. దాంతోపాటు 20 లక్షల ఉద్యోగాలు కల్పనకు శ్రీకారం జరిగిందని అన్నారు .ఇప్పటికే నాలుగు లక్షల పైగా ఉద్యోగాలు కల్పన జరిగిందన్నారు .గత వైసిపి హాయంలో పెట్టుబడులు తగ్గిపోయాయని ,జగన్ టాక్స్ తో పెట్టుబడిదారులు వణికిపోయారని అన్నారు. అయితే నేడుఫ్రీ టాక్స్ తో సీఎం చంద్రబాబు, లోకేష్ కృషి వల్ల రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఎన్నికల్లో హామీలు ఇవ్వని పథకాలను కూడా పేదల చెంతకు చేరుస్తున్నామని అన్నారు. నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి ,గ్యాస్ బకాయిల చెల్లింపు ,ఇంటి స్థలాల కల్పన దశలవారీగా కూటమి ప్రభుత్వం చేపడుతుందని ఎమ్మెల్యేలు శ్రావణ్ కుమార్, రామాంజనేయులు, మాధవి, నసీర్ వివరించారు .రాష్ట్రాన్ని పారిశ్రామిక హబ్ గా దూసుకెళ్లేందుకు కుటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని శ్రావణ్ కుమార్ అన్నారు. చౌకబారు విమర్శలను సైకో జగన్ సైన్యం విరమించుకోవాలని నజీర్ హితో పలికారు. విస్తరణకు వికేంద్రీకరణకు తేడా తెలియని వికృత మూరు?లు వైసీపీ నాయకులని మాధవి మండిపడ్డారు. తుఫాన్ తో దెబ్బతిన్న పత్తి తదితర రైతాంగాన్ని ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రామాంజనేయులు అన్నారు. విశాఖపెట్టుబడుల సదస్సు విజయవంతం కావడం పట్ల వైసిపి శ్రేణులకు భయం పట్టుకుందని ఎమ్మెల్యేలు ఎద్దేవా చేశారు

# మహాశివునికి ప్రత్యేక పూజలు




తెనాలి నవంబరు18(లక్ష్యంన్యూస్) స్థానిక గంగానమ్మపేటలో శ్రీ విద్యాపీఠం సాలిగ్రామ మఠం ఆధ్వర్యంలో మంగళవారం పూజ్య శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి)పర్యవేక్షణలో కార్తీకమాసం మాసశివరాత్రి సందర్భంగా మహాశివునికి అభిషేకాలు,రుద్రాభిషేకం, శివానందలహరి పారాయణం,శివసంకీర్తనలుప్రత్యేక పూజలు నిర్వహించి మాస శివరాత్రి ప్రత్యేకతను ప్రజ్ఞానంద సరస్వతి భక్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నంబూరు వెంకటకృష్ణమూర్తి, జాయింట్ సెక్రెటరీ ముద్దా భక్తుని రమణయ్య, గోపు రామకృష్ణ, రావూరి సుబ్బారావు,పల్లపోతు మురళీ మనోహర్, పెనుగొండ వెంకటేశ్వరరావు, తన్నీరు శ్రీనివాసు బాబు, రాజేశ్వరరావు, శ్రీ విద్యా పీఠం, సాలిగ్రామ మఠం జయలక్ష్మి మిత్ర మండలి సభ్యులు అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## భవన నిర్మాణ కార్మికుల

# సంక్షేమ పథకాలు అమలు చేయాలి

- 20 వ తేదీన నరసరావుపేటలో జరిగే ధర్నాను విజయవంతం చేయండి
- కరపత్రాలు పంపిణీ చేసిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలార్ మసూద






**నరసరావుపేట నవంబర్ 18 (లక్ష్యం న్యూస్)::**
భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల అమలుకు అడ్డంకిగా ఉన్న మెమో నెంబర్ 1214 రద్దుచేసి సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని ఈనెల 20వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు గాంధీ పార్కు వద్ద (కలెక్టర్ కార్యాలయం) జరగనున్న ధర్నా కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పల్నాడు భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి సిలార్ మసూద్ పిలుపునిచ్చారు. మంగళవారం పల్నాటి రోడ్డు భవన నిర్మాణ కార్మికులు అడ్డ వద్ద కరపత్రాలు పంచి కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక రూపాయి కూడా ఖర్చు లేకుండా రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూర్చే సంక్షేమ పథకాలను పునరుద్ధరణ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం సాచవేత ధోరణి సరైనది కాదని సంక్షేమ పథకాలు అమలు కాక పల్నాడు జిల్లాలో సుమారు 1000 మంది కార్మిక కుటుంబాలు అవస్థలు పడుతున్నాయని సుమారు 9 కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు డబ్బులు పెండింగ్లో ఉన్నాయని వీటిని వెంటనే పరిష్కరించి భావన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని జరగనున్న ధర్నాలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొమ్ముల సురేష్ కృష్ణయ్య శివరాత్రి శివ అప్పారావు, చిన్ని, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# "హాకర్స్ కబ్జా కోరల్లో విజయవాడ బీసెంట్ రోడ్ పరిసర ప్రాంతాలు".

**N.T.R జిల్లా, నవంబర్, 18 (లక్ష్యం న్యూస్)**
N.T.R జిల్లా విజయవాడ నగరం నడి బొడ్డు గా చెప్పుకునే ఏలూరు రోడ్, బీసెంట్ రోడ్ లెనిన్ సెంటర్లు హాకర్స్ చేతిలో ఆక్రమణ కు గురవుతున్న రోడ్లు రాజకీయ నాయకుల చేతుల్లో కొత్తగా దాదాపు 30 తోపుడు బండ్లు ఒక్కొక్క బండికి లెనిన్ సెంటర్ లో 500 చొప్పునఅదే బీసెంట్ రోడ్ లో అయితే 2000 రూపాయలు వరకు వసులు చేస్తున్న వైనం.ఒక వినియోగ దారుడు షాప్ కి వెళ్లి ఏదైనా వస్తువు కొనుగోలు చెయ్యాలంటే రోడ్ చుట్టు ప్రదక్షిణ చేయాల్సిందే. షాప్ మధ్యలో కాస్త చోటు ఇస్తే వెళ్ళిపోతామనిఅడగాలంటే కత్తి మీద సామె అని వాపోతున్న జనం.దిక్కు తోచని స్థితిలో వర్తకులు, వ్యాపారులు ఏ పార్టీ అధికారం లోకి వస్తే వాళ్ళు ఒక 20,30 బండ్లు, లేదా బల్లలు ఏర్పాటు చేసుకోవచ్చనే ధీమా.ఇలా ఆక్రమించుకుంటూ పోతే బెజవాడ కి దారేది అని భవిష్యత్తు లో రాబోవు తరం వెతుక్కోవాలేమో అని స్థానికులు అనుకుంటున్నారు.సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రక్కన కొత్తగా మళ్ళీ 15 తోపుడు బండ్లు గత కొంత కాలంగా ఖాళీ గా రోడ్ దాటడానికిఅడ్డంగా తాళలు వేసి అడ్డుగా ఉంచిన విధానం చుస్తే అద్దెకు బండ్లు ఇవ్వబడును, లేదా అమ్మబడును అనే సూచనప్రాయంగా తెలియాపారుస్తున్నట్టు ఉందన్నారు.హాకర్స్ కి బ్రతకడానికి అవకాశం కల్పించడం హర్షించిందగిన విషయం.ప్రధానం గా గమనించాల్సిన






విషయం ఏమిటంటే హాకర్స్ ఎండ అనక, వాన అనక, కష్టపడేది మధ్యలో దళారీ వ్యవస్థ ని పోషించడానికేనా అని ఆవేదన చెందుతున్న పరిస్థితి మనం గమనించవచ్చు.దళరీ వ్యవస్థ పెట్రేగిపోతున్న పట్టింపుకు రాని అధికారగనం.ఏ పార్టీ వస్తే ఆ పార్టీ కి కొమ్ము కాస్తూపోతుంటే వీళ్ళు ఇంకెప్పుడు స్థానికులకు న్యాయం చేస్తారు. ప్రజలను ఆదుకుంటారన్న నమ్మకం పూర్తిగా సన్నగిల్లిందని అనుకుంటున్నారు.ఇలా అయితే నగరం లో టౌన్ ప్లానింగ్ నగరపాలక సంస్థ, ట్రాఫిక్ పోలీస్ వ్యవస్థ ఉందా, లేదా ? అని అనుమానం వ్యక్తం చేస్తున్న స్టానికులు.!!!ఇప్పటికైనా కళ్ళు మూసుకున్న అధికారులు వారికి ఉన్నటువంటి అధికారాలను నాయకులకు కాకుండా ప్రజా క్షేమం కోసం ఉపోయోగిస్తారని



ఆశవాహదృక్పదం లో వినియోగదారులు, వ్యాపారాలు.

# ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షల విరమణ గురించి అధికారులు సమీక్ష

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 18( లక్ష్యం న్యూస్)**
శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం,విజయవాడ, ఇంద్రకీలాద్రిపై జరిగే భవాని దీక్షల విరమణ గురించి అన్ని శాఖల అధికారులు తో సమీక్ష నిర్వహించారు.

**భవానీ భక్తులు సంతృప్తి చెందేలా అమ్మ దర్శనం కల్పిద్దాం..**
- **డిసెంబర్ 11 నుండి 15వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణ**
- **ఆరు లక్షల మంది భవానీ భక్తులు తరలివస్తారని అంచనా..**
- **భవానీ దీక్షా విరమణలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయండి..**
- **దసరా విజయోత్సవ స్ఫూర్తితో భవానీ దీక్షా విరమణల ను విజయవంతం చేద్దాం**
- **ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు**

మాలధారణ చేయడం ద్వారా భవానీ దీక్షలను స్వీకరించి అత్యంత నియమనిష్టలతో 41 రోజుల పాటు పూజలు చేసి కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనానికి తరలివచ్చే భవానీ భక్తులు సంతృప్తి చెందేలా అమ్మవారి దర్శనభాగ్యం కల్పించడంతో పాటు ఇరుముడుల సమర్పణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి దీక్షా విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు.
డిసెంబర్ 11 నుండి 15వ తేదీ వరకు నిర్వహించన్ను భవానీ దీక్షల విరమణ కార్యక్రమంపై మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఆలయ ఈవో వి.కె. శీనానాయక్ లతో కలిసి సమన్వయ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.
సమావేశంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ డిసెంబర్ 11 నుండి 15వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. భవానీ దీక్షల విరమణకు గత ఏడాది 3.20 లక్షల మంది భవానీ భక్తులు దర్శనానికి తరలిరావడం జరిగిందని.. ఈ ఏడాది ఆరు లక్షల మందికిపైగా భక్తులు తరలివస్తారని అంచనా వేయడం జరిగిందన్నారు. భవానీ మాలధారణ చేసి 41 రోజులు కఠోరమైన నియమనిష్టలు భక్తి శ్రద్ధలతో పూజలు ఆచరించి అమ్మవారికి ఇరుముడులు సమర్పించేందుకు రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు తరలివస్తారన్నారు. అయిదు రోజుల పాటు భవానీ దీక్షా విరమణలు ఉంటాయని రోజుకు దాదాపు లక్ష వరకు భవానీ భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారన్నారు. చివరి రెండు రోజుల్లో దాదాపు లక్షా 50 వేల మంది భవానీ భక్తులు రానున్న దృష్ట్యా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ ఏడాది దసరా ఉత్సవాలలో అంచనాలకు మించి భక్తులు అమ్మవారి దర్శనానికి తరలివచ్చినప్పటికి అధికారులు సమన్వయంతో చేసిన ఏర్పాట్లు కారణంగా ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని విజయవంతంగా ఉత్సవాలను నిర్వహించామన్నారు. ఇదే స్ఫూర్తితో టీమ్ ఎన్టీఆర్ జిల్లా భవానీ దీక్షల విరమణను విజయవంతం చేయడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఏర్పాట్లను పరిశీలించేందుకు 36 సెక్టార్లను ఏర్పాటు చేసి ఒక్కో సెక్టార్‌కు ప్రత్యేక అధికారిని



నియమించడం జరిగిందన్నారు. ముఖ్యంగా భక్తుల హోల్డింగ్ పాయింట్లు కేశఖండన ప్రదేశాలు, స్నాన ఘట్టాలు, గిరిప్రదర్శన, క్యూ లైన్లు, ఇరుముడుల సమర్పణ, హోమ గుండం, లడ్డు విక్రయ కేంద్రాలకు సంబంధించిన సెక్టార్ అధికారులు అత్యంత అప్రమత్తంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ఇతర ప్రాంతాల నుండి అమ్మవారి దర్శనానికి విచ్చేసే భవానీ భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా సమాచార కేంద్రాలు నిరంతరం అనౌన్స్మెంట్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని లడ్డు విక్రయ కేంద్రాలు, ఉచిత భోజన సౌకర్యకేంద్రాల సంఖ్య పెంచాలన్నారు. ఈ ఏడాది 10 వేల మందికి పైగా భక్తులు కలశ జ్యోతులను సమర్పిస్తారని ఇందుకు అవసరమైన ఏర్పాటు చేయాలన్నారు. క్యూ మార్గంలో వాటర్ ప్రూఫ్ షామియానాలు, క్వాయిర్ మ్యాట్లు ఏర్పాటు చేయాలని మ్యాట్లను మూడో రోజు మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు అవసరమైన తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, హోల్డింగ్ పాయింట్ల వద్ద మరుగుదొడ్ల సంఖ్య పెంచాలని టోల్ గేట్ నుండి ఓం టర్నింగ్ మధ్యలో మరుగుదొడ్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భవానీ భక్తుల దీక్షా వస్త్రాలను స్నాన ఘట్టాల వద్ద వదిలివేస్తారని ఆయా ప్రాంతాలలో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వస్త్రాలను స్వీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏర్పాట్ల పరిశీలనకు కమాండ్ కంట్రోల్ కేంద్రంలో సమన్వయ శాఖలకు సంబంధించి ఇద్దరు సిబ్బందికి విధులు కేటాయించాలన్నారు.నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు మాట్లాడుతూ.. పోలీసు అధికారులు, సిబ్బంది.. వివిధ శాఖల అధికారులు, సెక్టార్ అధికారులను సమన్వయం చేసుకొని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేసి ఎటువంటి అవాంఛనీయల సంఘటనలు జరగకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. నగరంలో 300లకు పైగా సీసీటీవీలను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమైన ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తూ ఎక్కడ సమస్య ఎదురైనా తక్షణమే






పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.భవానీ దీక్షా విరమణలకు ప్రణాళికాయుత ఏర్పాట్లు: ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ మాట్లాడుతూ దసరా ఉత్సవాల తరహాలోనే భవానీ దీక్షా విరమణలను విజయవంతం చేసేందుకు ప్రణాళికాయుత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భవానీ భక్తులు ఇరుముడులు సమర్పించేందుకు మూడు ప్రదేశాలలో హోరీమ గుండాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కలశ జ్యోతుల భక్తులు, భవానీ భక్తులకు చిన్న లడ్డు, పులిహోర ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ సహకారంతో గిరి ప్రదర్శన, అమ్మవారి ఊరేంగింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం సామాన్లు క్లోక్‌రూమ్‌ల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. లడ్డుల విక్రయానికి 14 కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 850 మంది నాయి బ్రాహ్మణులతో 24 గంటలు కేశఖండన కేంద్రం నిర్వహించేలా ఏర్పాట్లు చేయనున్నామన్నారు. భవానీ భక్తుల సౌకర్యార్థం ఈ ఏడాది 20 లక్షల లడ్డులు సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 15 లక్షల వాటర్ బాటిల్స్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆద్యంతం ఆధ్యాత్మిక వాతావరణంలో దీక్షా విరమణలు జరిగేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయం భవానీ దీక్షలు విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఈవో శీనా నాయక్ వివరించారు.
సమావేశంలో అదనపు డిప్యూటీ పోలీస్ కమీషనర్ జి.రామకృష్ణ, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ ఈఈలు కె. కోటేశ్వరరావు, పి. రాంబాబు, ఆలయ సహాయ ఇంజనీయర్లు, పర్యవేక్షకులు, వైద్య, ఆరోగ్య, అగ్నిమాపక, నగరపాలక సంస్థ, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, మత్స్యశాఖ వీఎంసీ, సమాచార శాఖ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు మంత్రి నారా లోకేష్

# నిత్యావసర సరుకులు, రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేత

**మంగళగిరి నవంబర్ 18 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
దుగ్గిరాల మండలం పేరుకలపూడి అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. గత మూడు రోజుల క్రితం పేరుకలపూడి గ్రామానికి చెందిన శృంగారపాటి లక్ష్మి అనే ఒంటరి మహిళ కు చెందిన నివాస గృహం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో లక్ష్మి, ఆమె కుమార్తె, పిల్లలు కట్టుబట్టలతో మిగిలారు. ఈ విషయాన్ని గ్రామ టీడీపీ నాయకులు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులతో పాటు రూ. 20వేల



ఆర్థిక సహాయాన్ని స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు. మంత్రి నారా లోకేష్ కు బాధిత కుటుంబం, స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్, స్థానిక ఎంపీటీసీ తాళ్ల అశోక్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు



గోగం నాగేశ్వరరావు, తాడిపోయిన ఫణి శంకర్,సంపతి నాగేశ్వరరావు,నాదెండ్ల కనకయ్య,పాస్టర్ మోహన్ రావు గోళ్ళ పున్నారావు,కరేటి చంద్రశేఖర్, దానబోయిన సుబ్బారావు, మైలచిన్న, ఇతర గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మంగళగిరి పియంఎవై ఎన్టీఆర్ నగర్ (టిడ్కో)లో

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



మంగళగిరి నవంబర్ 18 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)
మంగళగిరి పియంఎవై ఎన్టీఆర్ నగర్ టిడ్కో గృహాసముదాయం లో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును టీడీపీ నాయకులు స్వయంగా భాదితురాలి ఇంటికి వెళ్ళి పంపిణీ చేశారు.చావలి ప్రీతి కి మంజూరైనా రూ. 26,702 లు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును భాదితురాలికి అందజేశారు. ఈ చెక్కును అందజేసిన వారిలో పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,కొండా జనార్దన్, జంజనం సాంబశివరావు,ఇండ్ల రజిని, చెన్నపట్నం సత్య,అబ్దుల్ షబీనా బేగం, గంజి శివసుధ, దివి జయశ్రీ, దండే శ్రీలక్ష్మి,సలా లీలావతి తదితరులు ఉన్నారు

# ప్రజా కలెక్టర్ లోతేటి శివశంకర్ జన్మదిన వేడుకలు

### - ఘనంగా నిర్వహించిన మాల మహానాడు, ఉద్యోగ సంఘాలు మరియు పలు సంఘాలు

నరసరావుపేట నవంబర్ 18 (లక్ష్యం న్యూస్)::
నరసరావుపేట పల్నాడు జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత ఆ యొక్క నూతన జిల్లాలో మొట్టమొదటి దళిత కలెక్టర్ గా పనిచేసి ఎంతోమంది ప్రజలకు అందుబాటులో ఉండి విస్తృత సేవలు అందించిన శ్రీ లోతేటి శివశంకర్ పుట్టినరోజు సందర్భంగా ఈరోజు పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంలో మాల మహానాడు మరియు ఉద్యోగ సంఘాలు అలాగే పలు సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ఆయన పుట్టినరోజు వేడుకలను పట్టణంలోని రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసిన అనంతరం కేకును కట్ చేసి ఆ యొక్క వృద్ధుల ఆశీర్వాదాలు లోతేటి శివశంకర్ కి ఉండాలని తదుపరి ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు ఫలాలు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు



డాక్టర్ గోదా జాన్ పాల్ మాట్లాడుతూ ఈ జిల్లాలో ఎంతోమంది వికలాంగులకు వృద్ధులకు పేద బడుగు బలహీన వర్గాల పక్షాన ఒక కలెక్టర్ గా కాకుండా సామాన్యుడిగా అందుబాటులో ఉంటూ విశిష్ట సేవలను అందించి ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కారం చేస్తూ నవోదయం పేరిట ఒక కార్యక్రమాన్ని తీసుకొని ఎంతో మందికి లోన్ల ద్వారా ఫోర్ వీలర్ లను అందిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్న శివశంకర్ భవిష్యత్తులో పేద ప్రజల ఆశీస్సులు ఉండాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ఎక్కడ పని చేసినా కొత్త పథకాలతో ప్రజల ఆశీస్సులు పొందుతూ ప్రజా కలెక్టర్ గా మరింత పేరు ప్రఖ్యాతలు సాధించాలని కోరుకున్నారు. ప్రభుత్వ వైద్యశాలతో పాటు వృద్ధాశ్రమంలో పండ్లు ఫలాలు పంపిణీ చేయడంతో పాటు కేకును కట్ చేసిన వారిలో డి ఆర్ టి ఏ కుమార్, టి.రజనీ, డి వి స్వామి, చార్వాక యూత్ అధ్యక్షులు డేవిడ్ విల్సన్, నరసరావుపేట నియోజకవర్గం వర్కింగ్ అధ్యక్షుడు విస్తాల జయరావు, జన జాగృతి మహిళా మండలి అధ్యక్షురాలు పిడతల రమాదేవి, సెయింట్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వంకాయలపాటి రవి, ఎంఐఎం నాయకులు కరీముల్లా, మాలమహానాడు నియోజకవర్గం అధ్యక్షులు అంబటి రామయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సేవా సామేలు, మండల అధ్యక్షులు ముచ్చు బ్రహ్మం, రొంపిచర్ల మండల యూత్ అధ్యక్షుడు బూదాటి సంసోను, దార్ల రాయన్న, పట్టణ కార్యదర్శి మెడబలిమి సాంబశివ, గదా నీలాంబరం, కొండ్రు యేసుపాదం, కొండా ప్రకాష్, వాసుపల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు మంగళగిరి విద్యార్థి



మంగళగిరి నవంబర్ 18 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)
కాకినాడలో నవంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ 39వ సబ్ జూనియర్స్, కాడేట్, సీనియర్ రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీల్లో మంగళగిరి కి చెందిన అమరావతి టైక్వాండో అకాడమీ క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పతకాలు దక్కించుకున్నారు.బాలికల విభాగంలో పి. రాధిక గోల్డ్ మెడల్ సాధించగా, టి. దేవయానీ బ్రాంజ్ మెడల్ సాధించింది. బాలుర విభాగంలో ఎం. హిందనిష్ విజయసాయిలు, జి. సాయి ఈశ్వర్ కార్తికేయ సిల్వర్ మెడల్ సాధించగా, పి. ప్రణీత్ బ్రాంజ్ మెడల్ సాధించారు.రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన పి. రాధిక పంజాబ్‌లో జరగనున్న జాతీయ స్థాయి టైక్వాండో ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించారని గుంటూరు జిల్లా టైక్వాండో జనరల్ సెక్రటరీ పి. సుబ్బారావు తెలిపారు.పతకాలు సాధించిన విద్యార్థులను, కోచ్ దుర్గాప్రసాద్‌ను జనరల్ సెక్రటరీ సుబ్బారావు అభినందించారు.

# మాచర్ల లో ఘనంగా 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు

**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 18 మంగళవారం (లక్ష్యం న్యూస్ )**

72వ అఖిలభారత సహకార వారోత్సవాలో భాగంగా పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి కార్యాలయంలో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సొసైటీ చైర్మన్ గుత్తికొండ సత్యనారాయణ రెడ్డి, డిసిఓ ఎం నాగరాజు, డి ఎల్ సిఓ టి. తిరుపతయ్య, ఎస్.డి.ఎల్.సి.ఓ షేక్ రహమతుల్లా, డైరెక్టర్లు బందారుపల్లి వెంకటేశ్వర్లు, వెండి నాగేశ్వరరావు, చీఫ్ మేనేజర్ కరుణాకర్ బాబు, సూపర్వైజర్ టిసిహెచ్ అంజిరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ నరసింహారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను కేటాయించిందన్నారు. సహకార వ్యవస్థల ద్వారా యువత, మహిళలు, బలహీన వర్గాల సాధికారత బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. "ఆత్మ నిర్భర్ భారత్" నూరు శాతం అమలులో సహకార సంగాల పాత్ర కీలకంగా మారిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతాంగానికి ఆర్థికంగా బలోపేతం చెందేందుకు సహకార సంఘాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. పరపతి సహకార సంఘాల ద్వారా గ్రామాలలో సాయిల్ టెస్టింగ్, కోల్డ్ స్టోరేజ్, పెట్రోల్ బంకులు, జన ఔషధీ, సోలార్ డ్రైయర్స్, మిల్క్ చిల్లింగ్ సెంటర్లు వంటి ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. అదేవిధంగా సహకార సంఘాల ద్వారా రుణాలు పొందిన రైతాంగం తిరిగి చెల్లించి సంఘాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈపీపీఎస్ ఎస్ ద్వారా 60 సంఘాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని బ్యాంకులతో పాటు సహకార సంఘాల బ్యాంకులు కూడా నూరు శాతం అప్డేట్ అయినట్లు తెలిపారు. అనంతరం జెండాను ఆవిష్కరించి



ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆడిటర్లు కుశల్ రావు, రాధా రాణి, శివ నాగేశ్వరరావు, సెక్రటరీ ఆర్ బ్రహ్మేశ్వరరావు, ఆర్ వెంకట్, జి నరసింహారావు, ఎనగంటి కోటయ్య రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ కే బి ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, మాచర్ల, పల్నాడు జిల్లా నందు జాబ్ డ్రైవ్ 62 మందికి ఉద్యోగ అవకాశాలు




**మాచర్ల ఇంచార్జ్ నవంబర్ 18 మంగళవారం ( లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశముల మేరకు ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నది. దీనిలో భాగముగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుంది. పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ. తమ్మాజి రావు తెలియపరిచినారు, 18-11-2025 న ఎస్ కే బి ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, మాచర్ల, పల్నాడు జిల్లా నందు జాబ్ డ్రైవ్ ను నిర్వించడం జరిగింది. ఈ జాబ్ మేళా కు 10 కంపెనీలు హాజరు కాగా 173 మంది యువతి. యువకులు. హాజరుఅయ్యారు వీరిలో 62 మంది ఉద్యోగాలకు ఏంపిక అయ్యారని తెలియపరిచారుఈ జాబ్ మేళాకు ముఖ్య అతిధి, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, డా.జె.లక్ష్మి కుమారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ వారు ఈ జాబ్ మేళ ను మాచర్లలో నిర్వహించడం చాలా సంతోషకరం అని తెలియజేశారు మరియు నియామక పత్రలు అందుకున్న యువతకు అభినందలు తెలుపుతు మరియు వారిని మరెన్ని ఉన్నత శిఖరాలను అందుకునే విధంగా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని తెలియజసినారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది జిల్లా ఉద్యోగ కల్పనా అధికారి యం. రవీంద్ర నాయక్, కిరణ్.రామకృష్ణ రెడ్డి, శ్రీకాంత్,జానీ బాషా కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి

డిస్కంల ప్రైవేటీకరణ ఆపాలి.నవంబర్ 20 ఛలో విద్యుత్ సౌధ కార్యక్రమంలో పాల్గొనండి...%ఎఃబ% పిలుపు
దీనిలో భాగంగా ఈరోజు చందాపురం సబ్ స్టేషన్ వద్ద కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలతోపాటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు, జెఎల్ఎం గ్రేడ్-2, స్టోర్ హమాలీలు తదితర అన్ని స్థాయిల ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 20 ఛలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని %ఎఃబ చీ=% జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వర రావు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నవంబర్ 20న అన్ని రాష్ట్రాల్లో ఛలో రాజధాని కార్యక్రమానికి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (%జుజుఖీ×%) పిలుపునిచ్చింది. మన రాష్ట్రంలో జరిగిన ఒప్పందానికి నిరసనగా అదే రోజు విజయవాడలో ఛలో విద్యుత్ సౌధా కార్యక్రమంలో విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఇప్పటికే %బవవబ,బవషబ% పిలుపునిచ్చాయనీ ఈ రోజు నందిగామ లో విద్యుత్ సబ్ స్టేషన్ లో కార్మికులతో ఆయన మాట్లాడుతూ ఏపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ప్రధానంగా కాంట్రాక్ట్ %ఉ% ఔట్సోర్సింగ్ ఉద్యోగులను సంస్థలో విలీనంచేసి రెగ్యులరైజ్ చేయాలని, గ్రేడ్-2 జెఎల్ఎంలకు ఎపిఎస్ఇబి సర్వీస్ రూల్స్ వర్తింపచేయాలని, రెగ్యులర్ ఉద్యోగులకు 4 పెండింగ్ డిఎలు వెంటనే విడుదల చేయాలని, వయో పరిమితి పెంచాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, పీసెట్ వర్కర్లకు ఉద్యోగ భద్రత, కనీసవేతనం చెల్లించాలని, కారుణ్యనియామకాల్లో నియమించిన వారికి రెగ్యులర్ ఉద్యోగులకిచ్చే వేతనాలు ఇవ్వాలని, కాంట్రాక్టు వర్కర్లకు 10లక్షల గ్రాట్యూటీ, కోటి రూపాయల ఇన్సూరెన్స్, పాత పీఆర్సి ఎరియర్స్, జెఇ, జెఏ, కన్వర్షన్స్ వేతనాలలో వ్యత్యాసం నివారించాలని, వన్ ఇండస్ట్రీ వన్ సర్వీస్ రెగ్యులేషన్స్ పాటించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరింది.కాని ప్రధాన సమస్యలన్నింటినీ పరిష్కరించకుండా విద్యుత్ యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించాయి. సమస్యలు పరిష్కరించేదాక సమ్మెను నిర్వహించకపోవడం కార్మికులకు, ప్రధానంగా కాంట్రాక్ట్ కార్మికులకు జెఎల్ఎం గ్రేడ్-2లకు నష్టం .విద్యుత్ సంస్థలో విలీనం అంగీకరించకపోవడంతో కార్మికుల్లో తీవ్ర నిరాశ, అసంతృప్తి మిగిలింది.విద్యుత్ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నది. దాంట్లో భాగంగానే అదానీ ద్వారా స్మార్ట్ మీటర్లు బిగిస్తుంది.




మన సంస్థమనుగడను ఉద్యోగులు కాపాడుకోవటానికి మనమందరం ఐక్యంగా పోరాటానికి సన్నద్ధం కావాలి. ప్రైవేటీకరణ విధానాలను తిప్పికొట్టాలి. ఈ నేపథ్యంలో నవంబర్ 20న విజయవాడలో జరిగే ఛలో విద్యుత్ సౌధా కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, పీస్ట్ కార్మికులు, గ్రేడ్-2 జెఎల్ఎంలు, రెగ్యులర్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె గోపాల్, బండి సత్యనారాయణ, రాజేష్, గాంధీ, భాష,కిషోర్, పాల్గొన్నారు...

# త్వరలో రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు



**నందిగామ నవంబర్ 18 లక్ష్యం న్యూస్**

ప్రాక్టీసింగ్ అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు బొలిశెట్టి గౌరీ మణి బలపరిచిన న్యా యవాదుల అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్స్ గా గెలిపించాలని ప్రాక్టీస్ సింగ్ అడ్వకేట్స్ వెల్ఫేర్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి మణిబాబు పేర్కొన్నారు. గతంలో పనిచేసిన స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి న్యాయవాదులకు సంబంధించిన సంక్షేమం, హెల్త్ కార్డులు, రక్షణ చట్టం, న్యాయవాదులపై జరుగుతున్న దాడులు పై వివక్ష చూపినారని, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు వారి ఇష్టానుసారంగా వెల్ఫేర్ స్టాంపు ను 50/ రు నుండి 250 రూపాయలకు పెంచినారు కానీ,న్యాయవాదు ల యొక్క సమస్యల పట్ల కానీ, సంక్షేమం పట్ల కానీ ఎటువంటి చొరవ చూపలేకపోయారని, వెల్ఫేర్ స్టాంపు పై ఉన్న ప్రేమ న్యాయవాదుల సంక్షేమంపై ప్రేమను చూపలేకపోయారని, రాబోయే రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో యువ న్యాయవాదు లకు, మహిళలకు, కొత్తవారికి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అప్పుడే రాష్ట్ర బార్ కౌన్సిల్ ప్రక్షాళన జరుగుతుందని, ఈ విషయాన్ని న్యాయవాదు లందరూ ఒక్కసారి ఆలోచించుకోవాలని, ప్రాక్టీస్ సింగ్ అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి బొలిశెట్టి గౌరీ మణి గారి ఆధ్వర్యంలో న్యాయవాదుల కు సం:రానికి 3 లక్షల ఉచిత హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించబడు తుందని, న్యాయవాదులు మరణించినట్లయితే వారికి మట్టి ఖర్చులకు 20 వేల ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ న్యాయవాదులకు ఇవ్వవలసిన గౌరవ వేతనాన్ని వచ్చే విధముగా కృషి చేస్తామని,గతంలో కట్టిన వెల్ఫేర్ ఫండ్ లో సగం వాపస్ ఇస్తామని, కట్టవలసిన వారికి కూడా మరొక అవకాశం కల్పిస్తామని, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి న్యాయవాదులు అందరికీ, నమ్మకం, భరోసా, భద్రత కల్పించే విధంగా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా అద్దంకి మణిబాబు పేర్కొన్నారు

# కష్టపడితేనే సంస్థలకైనా వ్యక్తులకైనా

## మంచి భవిష్యత్‌ఉంటుందని చెప్పడమే చంద్రబాబు తప్పా? : ప్రత్తిపాటి

**-విశాఖస్టీల్ ప్లాంట్ ను పోస్కో సంస్థకు అమ్మేయాలనుకున్నప్పుడు జగన్ కు కార్మికుల కష్టసుఖాలు గుర్తురాలేదా? : ప్రత్తిపాటి**

**-గత పాలకులు ఉక్కు ఫ్యాక్టరీని లేపేసి రాజధాని కడతామన్నప్పుడు విశాఖ ఉక్కు పరిరక్షకులు నోరేత్తలేదేం? : ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట నవంబర్ 18 లక్ష్యం న్యూస్**

రాష్ట్ర ప్రగతికి అడ్డుపడే రాజకీయ అజ్ఞానులు, కాలానుగుణంగా మారుతున్న అభివృద్ధి సాధ్యసాధ్యాల గురించి తెలియని మందబుద్ధులే విశాఖ ఉక్కుపై ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యల్ని వక్రీకరిస్తున్నారు.కష్టపడితేనే సంస్థలకైనా, వ్యక్తులకైనా మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పడం తప్పెలా అవుతుందో వారు సమాధానం చెప్పాలి. ఒక పబ్లిక్ సెక్టార్ సంస్థకు గతంలో దేశంలో ఏ ప్రభుత్వం, ఏ నాయకుడు చేయని సాయం చంద్రబాబు చేశారనే నిజాన్ని గ్రహించాలి.

**అప్పుడు స్టీల్ ప్లాంట్ అమ్మకానికి పెట్టి.. ఇప్పుడు నీతివాక్యాలా?**

అధికారంలో ఉన్నప్పుడు ఏకంగా స్టీల్ ప్లాంట్ ఆస్తులు, భూములు అమ్మకానికి పెట్టిన జగన్ %ఉ% కో నేడు నీతి వాక్యాలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. మొత్తం ఉక్కు



ఫ్యాక్టరీనే గంపగుత్తుగా రూ. 500 కోట్లకే పోస్కో సంస్థకు దారాధత్తం చేయాలని చూసిన వారు నేడు పోసుకోలు కబుర్లతో రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్నారనే నిజం ప్రజలకు తెలియంది కాదు. గత పాలకులు ఉక్కు ఫ్యాక్టరీని లేపేసి ఆ ప్రాంతంలో రాజధాని కడతామన్నప్పుడు విశాఖ ఉక్కుపరిరక్షకులు, కార్మిక పక్షపాతులు నోరేత్తలేదేమి? విశాఖ ఉక్కు పేరెత్తే అర్హత జగన్ కు వైసీపీకి లేదు. వాజ్ పేయ్ హాయాం నుంచి మోదీ పాలన వరకు విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు చంద్రబాబు ఎంతో కృషి చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చంద్రబాబు, పవన్ కల్యాణ్, బీజేపీనేతలు విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణకు కృషిచేశారు. ప్లాంట్ ను కాజేయాలని చూసిన జగన్ దుర్మార్గాన్ని పటాపంచలు చేస్తూ కేంద్రాన్ని ఒప్పించి, రాష్ట్రప్రభుత్వ రాయితీలతో కలిపి చంద్రబాబు రూ.14 వేల కోట్ల వరకు సాయం అందేలా చూశారు. అంతకుముందు వాజ్ పేయ్ ప్రధానిగా ఉన్నప్పుడే స్టీల్ ప్లాంట్ నష్టాల భర్తీకి రూ.1350 కోట్లు అందించింది చంద్రబాబు కాదా? మరోసారి రూ.1400 కోట్ల ప్యాకేజీ మంజూరు చేయించి ప్లాంట్ మనుగడను కాపాడింది ముమ్మాటికీ ముఖ్యమంత్రి చంద్రబాబే. ప్రభుత్వ సాయం, సహకార సద్వినియోగంతో సంస్థను వృద్ధి చేస్తేనే కార్మికులు, వారి కుటుంబాలకి ఉజ్వల భవిష్యత్ ఉంటుందనే అందరూ అంగీకరించాల్సిన వాస్తవం. ప్రభుత్వాలు, నాయకులు ప్లాంట్ మనుగడకోసం ఉదారంగా అందించే సాయాన్ని, కొందరు తమస్వార్థ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడం ఎంతవరకు సబబో విజ్ఞులైన ప్రతి ఒక్కరూ ఆలోచించాలి." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒకప్రకటనలో హితవుపలికారు.

# ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 451/470 మార్కులు సాధించిన షేక్ నజీర్



**నందిగామ నవంబర్ 18 లక్ష్యం న్యూస్**

శ్రీ అక్షరా జూనియర్ కాలేజ్ నందిగామలో చదుతున్న షేక్ నజీర్ చందర్లపాడు మండలం పొక్కునూరు గ్రామానికి చెందినఇబ్రహీం కుమారుడు ఇబ్రహీం రైతు వారి జీవనం. కుమార్డుని ఉన్నత స్థాయి లో చూడాలని ఇబ్రహీం కోరిక. తండ్రి కోరికను తీరుస్తాను అంటున్న నజీర్, నజీర్ ఇంకా బాగాచదివి మంచి మార్కులు ఇంకా



# పారదర్శకంగా పత్తి కొనుగోళ్లు

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

నందిగామ నవంబర్ 18 లక్ష్యం న్యూస్ :నందిగామ పత్తి కొనుగోలు కేంద్రం పరిశీలనపత్తి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అత్యంత పారదర్శకంగా పత్తి కొనుగోళ్లు చేపడుతున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చెప్పారు. సోమవారం నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రారంభమైన పత్తి కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... 2025 -26 పత్తి సీజన్ కు కేంద్ర ప్రభుత్వం 8,110 రూపాయల కనీస మద్దతు ధరను నిర్ణయించిందని చెప్పారు. తేమశాతం 8, అంతకన్నా తక్కువ ఉన్న పత్తికి ఈ ధర లభిస్తుందని చెప్పారు. 8 శాతం నుంచి 12 శాతం వరకు పెరిగిన ప్రతి శాతానికి ఒక శాతం చొప్పున మద్దతు ధర తగ్గుతుందని చెప్పారు. పత్తి అమ్మకానికి రైతు సేవ కేంద్రానికి ఆధార్, పట్టాదారు పాసుపుస్తకంతో వెళ్లి నమోదు చేసుకోవాలని సూచించారు. "కపాస్ కిసాన్" యాప్ ద్వారా పత్తి అమ్మకం స్లాట్ బుక్ చేసుకోవచ్చని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 400 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంచాలకులు (ఆర్జెడి) కే. శ్రీనివాసరావు, ఏడి డి.రాజాబాబు, సిసిఐ కొనుగోలు దారు ఎం.వెంకటేశ్వర నాయక్ మరియు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణపై క్విజ్ పోటీలు



**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 18 ( లక్ష్యం న్యూస్)**

58వ జాతీయ గ్రంథాలయవారోత్సవాలలో భాగంగా మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై చిత్రలేఖన పోటీలు, క్విజ్ పోటీలునిర్వహించినట్లు మాచర్ల గ్రంథాలయ అధికారి ఎం మెర్సీ తెలిపారు. ఈ సందర్భంగా పాఠకుల నుద్దేశించి మెర్సీ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా దీర్ఘకాలంగా ధరావతు దారుల వద్ద నుండి తిరిగిరాని పుస్తకములు ఈనెల 20వ తేదీలోపు తీసుకువస్తే అపరాధ రుసుము లేకుండా తీసుకుంటామన్నారు. పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగంపరుచుకోవాలని కోరారు. చిత్రలేఖనం, క్విజ్ పోటీలలో ఆదర్శ పబ్లిక్ స్కూల్, సెయింట్ ఆన్స్ గర్ల్స్ హైస్కూల్, సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, జడ్.పి.గర్ల్స్ హైస్కూల్ ,కృష్ణవేణిటాలెంట్ స్కూల్ విద్యార్థిని విద్యార్థినులు పాల్గొన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు 20వ తేదీన జరగనున్న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలలో బహుమతులు అందజేయనున్నట్లు మెర్సీ తెలిపారు.

# నేడు కారంపూడిలో రెండో దఫా అన్నదాత సుఖీభవ కార్యక్రమం

**– ముఖ్య అతిధిగా మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**మాచర్ల ఇంచార్జ్ /కారంపూడి నవంబర్ 18 ( లక్ష్యం న్యూస్ )**

మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు అందించే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన్ నగదు చెక్కుల పంపణీ కార్యక్రమం బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జరుగనున్నది. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరుకానున్నారు. ఈ పథకం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా 38 వేల 923 మంది రైతులకు రూ. 26.08 కోట్ల నగదును రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనున్నది.

# కామన్వెల్త్ చెస్ ఛాంపియన్ షిప్ -2025లో కాంస్య పతక విజేత ముసునూరి రోహిత్ ను అభినందించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ: నవంబర్ 18 లక్ష్యం న్యూస్**

మలేషియాలోని కౌలాలంపూర్ లో నవంబర్ 8 నుంచి 16 వరకు జరిగిన కామన్వెల్త్ చెస్ ఛాంపియన్ షిప్ – 2025లో కాంస్య పతకం సాధించిన విజయవాడకు చెందిన చెస్ గ్రాండ్ మాస్టర్ ముసునూరి రోహిత్ లలిత్ బాబు ను ఎంపీ కేశినేని శివనాథ్ అభినందించారు. రోహిత్ లలిత్ బాబు ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ ను విజయవాడకు చెందిన ముసునూరి రోహిత్ లలిత్ బాబు తన కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఎంపీ కేశినేని శివనాథ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. 15కి పైగా దేశాలకు పాల్గొన్న కామన్వెల్త్ చెస్ ఛాంపియన్ షిప్ –2025లో 9 రౌండ్లలో 7 పాయింట్ల సాధించి కాంస్య పతకం కైవసం చేసుకున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ కి ముసునూరి రోహిత్ లలిత్ బాబు వివరించారు. రోహిత్ లలిత్ బాబు ప్రతిభ, కృషి యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# నరసరావుపేట మార్కెట్ సెంటర్‌లోని అన్నా క్యాంటీన్‌కు లక్ష రూపాయల విలువైన RO ప్లాంట్ బహూకరణ

**పి-4 ఫలితాలను సాధిస్తున్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**





**నరసరావుపేట నవంబర్ 18 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆదేశాల మేరకు, పి-4 కార్యక్రమం ద్వారా నరసరావుపేట మార్కెట్ సెంటర్‌లోని అన్నా క్యాంటీన్‌కు లక్ష రూపాయల విలువ చేసే ఆర్వో మంచినీటి ప్లాంట్‌ను మురళి పెయింట్స్ అధినేతలు మంగళవారం బహూకరించారు.కీర్తిశేషులు కోట మురళీమోహన్ రావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు ఈ ఆర్వో ప్లాంట్‌ను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబుఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఆర్వో ప్లాంట్ ద్వారా అన్నా క్యాంటీన్‌కు వచ్చే ప్రతి పేద, మధ్య తరగతి వ్యక్తికీ స్వచ్ఛమైన మంచినీరు అందుబాటులోకి వస్తుందని శాసనసభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అన్నా క్యాంటీన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.1.62 కోట్లు మంజూరు : ప్రత్తిపాటి

-ప్రత్యేకవిజ్ఞప్తిపైస్పందించినియోజకవర్గంలోని పలు పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించిన మంత్రి లోకేశ్

**చిలకలూరిపేట నవంబర్ 18 లక్ష్యం న్యూస్**



చిలకలూరిపేట మండలంతో పాటు, నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగునీరు, ల్యాబ్ లు, ప్రహరీల నిర్మాణం, కంప్యూటర్ రూముల ఏర్పాటుకు ప్రభుత్వం అదనంగా నిధులు మంజూరు చేసింది. మంత్రి లోకేశ్ గతంలో చేసిన విజ్ఞప్తిపై స్పందించి, కేంద్రప్రభుత్వ సహకారంతో చిలకలూరిపేట రూరల్, పట్టణ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.2.10 కోట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. దానికి కొనసాగింపుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పాఠశాలల అభివృద్ధికి కూడా అదనంగా నిధులు కేటాయించారు. చిలకలూరిపేట మండలంతో పాటు ఇతర మండలాల్లోని పాఠశాలలకు కూడా నిధులు కేటాయించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ ను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. తన అభిప్రాయాలు, సూచనలు పరిగణనలోకి తీసుకున్న మంత్రి లోకేశ్ నాదెండ్ల, యడ్లపాడు మండలాల పరిధిలోని, మౌలిక వసతులు అవసరమైన కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు నేడు అదనంగా బిగ్స్ (బేసిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ ఇన్ గవర్నమెంట్ స్కూల్స్) కార్యక్రమంలో భాగంగా మరో రూ.1.62 కోట్లు మంజూరు చేయిస్తున్నట్లు తెలియచేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అడిగిన వెంటనే పాఠశాలల అభివృద్ధికి కేంద్ర సహకారానికి, రాష్ట్ర కేటాయింపులు జతచేసి నిధులు మంజూరు చేసినందుకు నియోజకవర్గ ప్రజలు, ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయుల తరుపున మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను." అని మాజీమంత్రి ప్రత్తిపాటి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నరసరావుపేటలో రూ.85 లక్షలతో తారు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన





## ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు చొరవతో అభివృద్ధి పరుగులు

**నరసరావుపేట నవంబర్ 18 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం వేగంగా సాగుతున్నాయి, దానికి నిదర్శనంగా ఉప్పలపాడు ఎన్టీఆర్ కాలనీకి వెళ్లే మెయిన్ రోడ్డును ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.85 లక్షల వ్యయంతో తారు రోడ్డుగా నిర్మిస్తున్నట్లు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు.మంగళవారం నరసరావుపేట లోని వినుకొండ రోడ్డులోని ఉప్పలపాడు ఎన్టీఆర్ కాలనీ లేఅవుట్‌కు వెళ్లే మెయిన్ రోడ్డు ను తారు రోడ్డుగా నిర్మించడానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టాయి. ఆ దిశలో భాగంగానే ఎన్టీఆర్ కాలనీ వాసుల ఎప్పటి కోరికను నెరవేరుస్తూ ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాం" అని పేర్కొన్నారు. 850 మీటర్ల పొడవు, 60 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్న ఈ తారు రోడ్డుతో పాటు, 2026 మార్చి నాటికి కాలనీలో సైడ్ కాలువలు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, స్ట్రీట్ లైట్ల నిర్మాణం కూడా పూర్తవుతాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, రాష్ట్ర గ్రంథాలయ శాఖ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, నరసరావుపేట మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ కాలనీ వాసులు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు చొరవకు కృతజ్ఞతలు తెలిపారు.

# వీరుల మహోత్సవాలను విజయవంతం చేయండి -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 18 ( లక్ష్యం న్యూస్ )**



పలనాట అత్యంత వైభవోపేతంగా జరిగే చారిత్రాత్మక ఉత్సవాల్లో ఒకటైన కారంపూడి వీరల మహోత్సవాలను విజయవంత చేయాలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం కోరారు. ఐదురోజుల ఉత్సవాల్లో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యటకులు, వీరాచారవంతులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సనాతన సంస్కృతి ఉట్టిపడేలా ఉత్సవాలు నిర్వహిస్తారని వివరించారు. అలానే స్థానిక రైతు సంఘం ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల బండలాగు బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమంలో పల్నాడు ప్రాంతంలోని అన్నీ వర్గాల ప్రజలు, అధికారులు, కూటమి పార్టీల పెద్దలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవాలకు విచ్చేసే వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్నీ శాఖల అధికారులతో పాటు కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు సహకరించాలని ఆయన విన్నవించారు.

# దాతలు ముందుకొస్తే పేదరికం దరిచేరదు

- బాలకృష్ణ, నరేష్ సేవలు స్ఫూర్తిదాయకం..!
- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మందరెడ్డి

**వెల్దుర్తి : నవంబర్ 18 ( లక్ష్యం న్యూస్ )**

దుర్గి మండలం, అడిగొప్పల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ యాగంటి బాలకృష్ణ, మండల టీడీపీ యువ నాయకులు యాగంటి నరేష్ ల సేవలు స్ఫూర్తిదాయకమని శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి. కొనియాడారు. అడిగొప్పల గ్రామానికి చెందిన మాశెట్టి భాస్కరరావు అనే విద్యార్థికి ఉన్నత చదువులు ఆర్థిక భారం కావడంతో విషయం తెలుసుకున్న బాలకృష్ణ, నరేష్ లు పీ-4 కుటుంబం ద్వారా విద్యార్థి చదివించేందుకు ముందుకు వచ్చారు. మంగళవారం వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో



శాసన సభ్యులు జూలకంటి సమక్షంలో పీ - 4 బంగారు కుటుంబం ద్వారా విద్యార్థిని దత్తకు తీసుకున్నట్లు ప్రకటించారు. అలానే బాలకృష్ణ, నరేష్ లు చెరో రూ. 50 వేల చొప్పున మొత్తం రూ. లక్ష నగదును ఎమ్మెల్యే జూలకంటి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పీ %-% 4 విధానంలో దాతలు ముందుకు వస్తే.., పేదరికం దరిచేరదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక ఆలోచన పీ-4 బంగారు కుటుంబాలని.., ఆ ఆలోచనలకు తగ్గట్లు మార్గదర్శులుగా నిలుస్తున్న దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యాగంటి బాలకృష్ణ, నరేష్ లను ఆయన అభినందించారు. నియోజకవర్గ పరిధిలో దాతలు ముందుకు వచ్చి .., పేదరికాన్ని పారదోలడంలో భాగస్వామ్యం వహించాలని కోరారు.

# తాళ్లపల్లిలో భూ సర్వే పరిశీలన, పారదర్శకతతో పూర్తి చేయాలి: తహసీల్దార్ కిరణ్ కుమార్

## శాశ్వత భూ పరిష్కారానికి సమగ్ర సర్వే కీలకం

**మాచర్ల : నవంబర్ 18 ( లక్ష్యం న్యూస్):**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ సర్వే పనులను మాచర్ల మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో తహసీల్దార్ కిరణ్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సర్వే జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో గమనించారు. ముఖ్యంగా గ్రామ కంఠం ప్రాంతాల్లోని ఆక్రమణలు, వివిధ భూముల హద్దుల విషయంలో తలెత్తే సమస్యలకు తావు లేకుండా, అత్యంత పారదర్శకతతో సర్వే పనులను నిర్వహించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.తహసీల్దార్ కిరణ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... సంవత్సరాల తరబడి పరిష్కారం కాని భూ సమస్యలకు, హద్దుల తగాదాలకు ప్రభుత్వం చేపట్టిన ఈ సమగ్ర సర్వే ఒక శాశ్వత పరిష్కారాన్ని చూపనుందని అన్నారు. దీని ద్వారా ప్రతి రైతు భూమికి భద్రత లభిస్తుందని, భవిష్యత్తులో వివాదాలకు తావు లేకుండా పోతుందని ఆయన పేర్కొన్నారు.అధికారులు సర్వే పనుల్లో ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. "ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి అంగుళాన్ని కొలవాలి. రైతులకు, గ్రామ ప్రజలకు ఎటువంటి సందేహాలు లేకుండా, పూర్తి వివరాలను తెలియజేస్తూ ముందుకు సాగాలి. సర్వే పూర్తయిన తర్వాత భూ రికార్డులు పక్కాగా, కచ్చితత్వంతో ఉండేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది" అని తహసీల్దార్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్ రాజు, సచివాలయ సర్వేయర్లు, వీఆర్ఓలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ హైస్కూల్ లో 40వ వార్షికోత్సవ వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు







**నరసరావుపేట నవంబర్ 18 (లక్ష్యం న్యూస్)::** నరసరావుపేట ఇంటిగ్రేటెడ్ హైస్కూల్ 40వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు, మానసిక వికలాంగులకు ప్రత్యేక విద్యా బోధన అందిస్తున్న ఈ పాఠశాల 40 సంవత్సరాలుగా అందరి మనసులను గెలుచుకుంటూ సేవలందిస్తోందని అన్నారు. నాలుగు దశాబ్దాలుగా ఈ పాఠశాల నిరంతరం దివ్యాంగ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తుండటం అత్యంత అభినందనీయం. ఇలాంటి సంస్థలకు ప్రభుత్వం తరపున అండగా నిలుస్తాం" అని హామీ ఇచ్చారు.

వేడుకల్లో విద్యార్థులు అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అతిథులను ఆకట్టుకున్నారు. పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్న ఈ కార్యక్రమం సంతోషంగా ముగిసింది.



# ప్రధాన రోడ్ల నందు చెత్త నిలువలు ఎప్పటికప్పుడు తరలించాలి

## కమిషనర్ జి.రఘునాథ రెడ్డి



బాపట్ల రూరల్ నవంబర్ 18(లక్ష్యం న్యూస్) బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు మంగళవారం ఉదయం కమిషనర్ .జి. రఘునాథ రెడ్డి కర్లపాలెం రోడ్డు మరియు జి.బి.సి. రోడ్ ప్రాంతాల్లో పర్యటించారు. సాధారణ తనిఖీలలో భాగంగా ఆయన ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి స్థానిక సమస్యలు, పట్టణ పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా కు సంబంధించిన అంశాలు తదితర అంశాలను గురించి నేరుగా వారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగుననే పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు వార్డుల్లో వారు ప్రతిరోజూ నిర్వహిస్తున్న కార్యకలాపాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పౌరులకు వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించేందుకు సమయపాలనతో విధులకు హాజరై, పారిశుద్ధ్యం నిర్వహణ విషయంలో అలసత్వం వహించకూడదని కమిషనర్ ఆదేశించారు. ప్రధాన రోడ్ల నందు చెత్త నిలువలు ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు. డోర్ టు డోర్ కలెక్షన్ తప్పక నిర్వహించాలన్నారు. తడి చెత్త,పొడి చెత్త మరియు మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తర్వాత మాత్రమే ప్రజల నుంచి సేకరించే విధంగా చూడాలన్నారు.

ఆలాగుననే వివేకానంద మునిసిపల్ పార్కును ఆయన పరిశీలించారు. సుందరీకరణ పనులు దాదాపు పూర్తికావొచ్చిన సందర్భంగా మిగిలిన పనులును కూడా త్వరగా పూర్తి చేయాలనీ గుత్తేదారుని ఆయన ఆదేశించారు.సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించిన ఆయన ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేసి,క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలని మరియు స్వచమైన త్రాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.

# శతాధిక వృద్ధురాలు

# లషేక్ గౌస్ ఉన్ బీ(105)మృతి

**నందిగామ నవంబర్ 18 లక్ష్యం న్యూస్**
ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణానికి చెందిన శతాధిక వృద్ధురాలు షేక్ గౌస్ ఉన్ బీ(105) నవంబర్ 18న మృతి చెందారు. ఆమె భర్త మీరా హుస్సేన్ యుక్త వయస్సులో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. గౌస్ ఉన్ బీ ఎలాంటి అనారోగ్యానికి గురికాలేదు...105 సంవత్సరాల వరకు కూడా తన పనులను తానే చేసుకుని సహజమరణం పొంద్యారు ఆమె ను ముస్లింసంప్రదాయ ప్రకారం నందిగామ లోని జుమా మసీదులో అంత్యక్రియలు నిర్వహిస్తారు అని కుటుంబ సభ్యులు తెలియజేశారులిఆమె సహజ సిద్ధ ఆహారం ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువ గా తీసుకునేవారని అందుకే ఇంతకాలం నూటఐదు సంవత్సరాలు బ్రతికారని తెలియపరిచారు



# లూథరన్ హై స్కూల్‌లో పాస్టర్ల సమావేశం.

## విద్యా సంస్థ రక్షణకు పిలుపు.




**యడ్లపాడు నవంబర్ 18 లక్ష్యం న్యూస్**
మండలకేంద్ర మైన ఎడ్లపాడు గ్రామంలోని లూథరన్ హై స్కూల్ ఆవరణలో మంగళవారం పాస్టర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రిటైర్డ్ జిల్లా జడ్జి మరియు ఆంధ్ర లూథరన్ చర్చ్( ఏ ఎల్ సి) నిర్వహణాధికారి యేసు రత్నకుమార్ ప్రధాన అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 80 మంది పాస్టర్లు మరియు ఏ ఎల్ సి సంఘసభ్యులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారు "లోకేష్ సార్ మా స్కూల్ కాపాడండి", "మా స్కూలు మా హక్కు", "సేవ్ లూథరన్ హై స్కూల్" అనే ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. వారు ప్రభుత్వ విద్యా సంస్కరణల పేరుతో చరిత్రాత్మక లూథరన్ హై స్కూల్‌ను మూసివేయాలనే యత్నాలు జరుగుతుండటం పై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.సమావేశం అనంతరం యేసు రత్నకుమార్ మాట్లాడుతూ,ఆంధ్ర ఇవాంజెలికల్ లూథరన్ చర్చ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక విద్యా సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని తెలిపారు.ఇటీవల ఏ ఈ ఎల్ సి విద్యా సంస్థల పర్యవేక్షణ కోసం రిటైర్డ్ జడ్జిలతో కూడిన కొత్త కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ కమిటీ విద్యా నాణ్యతను కాపాడటమే తన ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు.ఎడ్లపాడు స్కూల్ కమిటీ సభ్యుల వైఖరిపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి అధికార బాధ్యతలు లేకుండా,అదే గ్రామంలో కుత వేటు దూరంలో ఉన్న జిల్లా పరిషత్ స్కూల్ కట్టుకొని, లూథరన్ స్కూల్ విద్యార్థులను అక్కడికి మార్చేందుకు ప్రయత్నించడం సరైంది కాదని విమర్శించారు. తరగతి గదుల్లో అనుమతి లేకుండా ప్రవేశించి "ఈ స్కూల్ మూసివేయబడుతుంది" అని విద్యార్థులలో భయం కలిగించడాన్ని ఆయన నిరసించారు.స్కూల్ భూమిని ఈ ప్రాంత పూర్వీకులు దాతృత్వంగా ఏ.ఈ.ఎల్.సి సంస్థకు విద్యార్థుల ప్రయోజనార్థం విరాళంగా ఇచ్చారని,గత 70 సంవత్సరాలుగా ఆంధ్ర లూథరన్ చర్చ్ ఈ పాఠశాలను విజయవంతంగా నడుపుతుందని రత్నకుమార్ గుర్తుచేశారు.స్కూల్ ఆస్తులపై ఎవరైనా హక్కులు లేదా చట్టబద్ధ పత్రాలు కలిగి ఉంటే వాటిని బహిరంగంగా కోర్టు ద్వారా తెలియజేయగలరని అన్నారు.ఇప్పటికే ఈ స్కూల్‌కు సంబంధించిన కేసు కోర్టులో విచారణ పూర్తై, తీర్పు రిజర్వులో ఉందని ఆయన వెల్లడించారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎవరూ స్వప్రయోజనాల కోసం స్కూల్ కార్యకలాపాలను భంగపరచరాదని హెచ్చరించారు.ఈ సందర్భంగా పాస్టర్లు, చర్చ్ సభ్యులు మరియు స్థానికులు కలిసి లూథరన్ హై స్కూల్‌ను కాపాడేందుకు ఐక్యంగా పోరాడాలని నిర్ణయించారు.ఈ స్కూల్ ఈ ప్రాంతంలో శతాబ్దాలుగా విద్యా సేవలను అందిస్తూ వేలాది మంది విద్యార్థులకు వెలుగునిచ్చిన సంస్థగా గుర్తించబడింది అని వారు తెలిపారు.

# జిల్లా స్థాయి కమిటీ (డి.ఎల్.సి) సమావేశం

నరసరావుపేట నవంబర్ 18 (లక్ష్యం న్యూస్)
అటవీ హక్కుల చట్టం, 2006 మరియు సంబంధిత నిబంధనలు %-% 2007 ప్రకారం, షెడ్యూల్డ్ తెగల హక్కుదారులు అయిన అచ్చంపేట పేట మండలం, తాడువాయి గ్రామం 7 లబ్ధిదారుల మరియు బెల్లంకొండ మండలం, వెంకటాయ పాలెం గ్రామనికి 1 లబ్ధిదారుకు సంబంధించిన జిల్లా స్థాయి కమిటీ (డి.ఎల్.సి) సమావేశం పల్నాడు జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారిత అధికారి శ్రీ డి.అమర సుబ్బయ్య ఆధ్వర్యంలో సంభందించి నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ మరియు (డి.ఎల్.సి) చైర్మన్ (ఆర్.ఓ.ఎఫ్.ఆర్) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్, పల్నాడు జిల్లా కృతికా శుక్ల మాట్లాడుతూ పంచాయతీ రాజ్ సంస్థల ద్వారా నియమించవలసిన డి.ఎల్.సి కమిటీ సభ్యుల నియామకం 2023 నుండి పెండింగ్‌లో ఉన్నందున, దీనిని అత్యవసరంగా పూర్తిచేయాలని సూచించారు.అదేవిధంగా పల్నాడు జిల్లా అటవీ శాఖ అధికారి డి.ఎల్.సి సభ్యులు కృష్ణప్రియ మాట్లాడుతూ గత డి.ఎల్.సి సమావేశంలో దరఖాస్తుదారుల హక్కుల పరిశీలనకు సంబంధించిన అంశాలపై ప్రాథమిక పరిశీలన పూర్తయ్యిందని, అవసరమైన అదనపు తనిఖీలు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టం 2006 యొక్క 12%యా%(6) మరియు 2007 మార్గదర్శకాలు ప్రకారం చేపట్టాల్సిన అవసరాన్ని వివరించారు. సత్తెనపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి సమావేశంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారిత అధికారి డి. అమర సుబ్బయ్య, డి.ఎల్.సి కన్వీనర్ (ఆర్.ఓ.ఎఫ్.ఆర్) గా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ /డి.ఎల్.సి చైర్మన్ (ఆర్.ఓ.ఎఫ్.ఆర్) మరియు అటవీ శాఖ అధికారి (డి.ఎల్.సి మెంబర్) వారి సూచనల మేరకు తదుపరి కార్యాచరణను త్వరితగతిన చేపట్టి, అవసరమైన చర్యలు మరల నిర్వహించనున్నట్టు తెలిపారు.




# జాతీయగ్రంథాలయవారోత్సవాల్లోభాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు






**చిలకలూరిపేట నవంబర్ 18 లక్ష్యం న్యూస్**
పట్టణంలోని శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఐదోవ రోజైన మంగళవారం పలు కార్యక్రమాలు రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం ఆధ్వర్యంలో నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు బోనం వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం వలన కలిగే ప్రయోజనం గురించి విద్యార్థులకు వివరించారు. ప్రపంచ నాగరికత అచ్చుయంత్రం కనుగొన్నాక శరవేగంగా అభివృద్ధి చెందిందన్నారు. బాల్యం నుండే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూనియర్, సీనియర్ విద్యార్థులకు విడివిడిగా జనరల్ క్విజ్ పోటీ నిర్వహించారు. తొలుత గ్రంథాలయ ఉద్యమ ప్రముఖుల చిత్రపటాలకు పూలమాలలు వేసి స్మరించారు. విద్యార్థులచే పుస్తక పఠన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పండరీపురం రోటరీ క్లబ్ పెద్దలు బి.చెంచుపున్నయ్య, అలా దాసునాయన, బిట్రా నాగేశ్వరావు, అలాంఘూర్ మోహన్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బొప్పూడి వెంకటేశ్వర్లు తో పాటు వివిధ పాఠశాలలనుండి వచ్చిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రంథాలయాభివృద్ధి కమిటి కార్యదర్శి డా. దార్ల బుజ్జిబాబు, గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి డి.వీర్రాజు, సిబ్బంది సరోజినీ, సలోమి, అచ్చమ్మ, సాంబిరెడ్డి, తదితరులున్నారు.

# ఎంపీ కేశినేని శివనాథ్ను మర్యాదపూర్వకంగా కలిసిన విజయవాడ రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసర్



విజయవాడ :నవంబర్ 18 లక్ష్యం న్యూస్
ఇటీవల విజయవాడ రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ గా నియమితులైన ఎస్. విజయలక్ష్మీ కి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపుతూ కొండపల్లి బొమ్మను బహుకరించారు . బందర్ రోడ్డ్ స్టాలిన్ సెంటర్ మాల్ లోని పాస్ పోర్ట్ సేవా కేంద్రం లో ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం ఆమె ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ తమ కార్యాలయంలో ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. అలాగే ఎంపీ కేశినేని శివనాథ్ తన సహకారం వుంటుందని తెలియజేశారు.

# షేక్ ఖాతి జాబి పార్ధివ దేహానికి నివాళులర్పించిన మర్రి రాజశేఖర్



**యడ్లపాడు నవంబర్ 18 లక్ష్యం న్యూస్**
మండలం లోని లింగారావుపాలెం గ్రామ సర్పంచ్ షేక్ కరిమూన్ అత్తయ్య (షేక్ మహబూబ్ సుభాని తల్లి) షేక్. ఖాతిజాబి స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొన్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారి స్వగృహం వద్ద ఉన్న పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారివెంట ఆలోకం శ్రీనివాసరావు , కోయ సీతారామయ్య , ఆలోకం వీరాంజనేయులు , మద్దుకూరి మల్లికార్జున రావు , రావూరి నాగేశ్వరరావు , షేక్ నాగులు , కొత్తపల్లి మల్లికార్జున రావు తదితరులున్నారు

## నరసరావుపేట 31 వ వార్డు బరంపేటలో

# చైన్ స్నాచింగ్

**– ముగ్గు వేస్తున్న మహిళ మెడలో నానుతాడు లాక్కొని ద్విచక్ర వాహనంపై పరారీ అడ్డుకున్న బాధిత మహిళపై దాడి**

**నరసరావుపేట నవంబర్ 18 (లక్ష్యం న్యూస్)::**
ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు ముగ్గు వేస్తున్న మహిళ మెడలో బంగారు నానుతాడు లాక్కొన్నారు. అడ్డుకున్న బాధిత మహిళ పై విచక్షణా రహితంగా దాడికి పాల్పడిన సంఘటన సోమవారం తెల్లవారుజా మున పట్టణంలో చోటుచేసుకుంది. టూటౌన్ పోలీ సులు తెలిపిన వివరాలు.. బరంపేట మొదటి వీధిలో నివాసం ఉంటున్న పెరుగుపల్లి అభినయ ఇంటి ఎదుట తెల్లవారుజామున ముగ్గు వేస్తుంది. ఆ సమయంలో ద్విచక్రహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు ఆమె మెడలో నానుతాడును లాక్కొని వెళు న్నారు. ద్విచక్రవాహనంపై పారిపోతున్న వారిని కేకలు వేసుకుంటూ వెంబడించి వాహనం వెనుక కూర్చున్న యువకుడిని పట్టుకొంది. ఆమె పై దాడిచేసి బలంగా నెట్టటంతో అభినయ క్రిందపడింది. ఆమెకు బలమైన గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న సీఐ ప్రభాకర్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చోరీ జరిగిన తీరును బాధి తురాలిని అడిగి తెలుసుకున్నారు. సంఘటన జరి గిన ప్రాంతంలో సీసీ పుటేజ్ వీడియోలు సేకరిం చారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P.
and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO

## ఝాన్సీ లక్ష్మీభాయి జయంతిసందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో “స్త్రీ శక్తి పరుగు పందెం పోటీలు ”







**గుంటూరు నవంబర్ 18(లక్ష్యం న్యూస్)::**
ఝాన్సీ లక్ష్మీభాయి జయంతి సందర్భంగా ఈ రోజు ఉదయం గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో %ఏబీవీపీ% ఆధ్వర్యంలో “స్త్రీ శక్తి రన్నింగ్ కాంపిటిషన్” కార్యక్రమం నిర్వహించబడింది. గుంటూరు నగరంలోని పలు కాలేజీలకు చెందిన భారీ సంఖ్యలో యువ బాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు.కార్యక్రమానికి ప్రధాన అతిథిగా ఆంధ్రప్రదేశ్ %బీజేపీ% ప్రధాన అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాశ్ నారాయణ గారు హాజరై, ఝాన్సీ లక్ష్మీభాయి యొక్క శౌర్యం, ఆమె చూపిన దేశభక్తి, మహిళా సాధికారతపై విశదీకరించారు.అదేవిధంగా, యువతలో ప్రత్యేకించి బాలికలు క్రీడల్లో పాల్గొనడం ఎంత ముఖ్యమో, క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాసానికి, శారీరక దృఢత్వానికి ఎలా దోహదపడతాయో వివరించారు.తరువాత, వల్లూరు జయప్రకాశ్ నారాయణ గారు, %ఏబీవీపీ% కార్యకర్తలు మరియు %బీజేపీ% నాయకులతో కలిసి రన్నింగ్ పోటీలకు ఫ్లాగ్ ఆఫ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన %ఏబీవీపీ% నాయకత్వానికి, పాల్గొన్న విద్యార్థినులకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో ఈదర శ్రీనివాసరెడ్డి, వెంకటేష్ రాయుడు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## పుస్తకాలు విద్యార్థుల నేస్తాలు






**గుంటూరు నవంబర్ 18(లక్ష్యం న్యూస్)::**
టి జె పి ఎస్ కళాశాల ( స్వయం ప్రతి పత్తి ) గ్రంధాలయ విభాగం వారి ఆధ్వర్యంలో గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు” భవిష్యత్తు లో కృత్రిమ మేధ పాత్ర “ అనే అంశంపై వ్యాస రచన పోటీ జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కన్నా విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ కన్నా మాస్టారు గారు ముఖ్య అతిధిగా విచ్చేశారు. వీరు మాట్లాడుతూ విద్యా సంస్థకి గ్రంధాలయం గుండె వంటిదని, విద్యార్థులు తప్పనిసరిగా గ్రంధాలయాన్ని వినియోగించుకుని జ్ఞానాన్ని పొందాలని చెప్పారు. అంతే కాకుండా పుస్తక పఠనం విద్యార్థుల మస్థిస్కాలను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్తాయాని చెప్పారు. ఈ వ్యాస రచన పోటీలలో పదవతరగతి విభాగం లో ఎస్ కె బి యం (ప్రధమ బహుమతి ), ది సెంట్రల్ స్కూల్ (ద్వితీయ బహుమతి ), ఇంటర్మీడియట్ విభాగం లో శ్రీ శారదా నీకేతన్ (వరుసగా ప్రధమ,, ద్వితీయ బహుమతి ),ప్రోత్సహ బహుమతులు చలమయ్య, మాజేటి గురవయ్య, శారదా నీకేతన్, ది సెంట్రల్ స్కూల్ పొందాయి. ఈ కార్యక్రమం లో పి జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. అనితా దేవి, డిగ్రీ, పి జి గ్రంధాలయ శాఖాదిపతులు శ్రీమతి బి సాయి కళ, శ్రీమతి కె పద్మజ, గ్రంధాలయ సిబ్బంది శ్రీమతి డి లక్ష్మి సౌజన్య, కె నాగమ్మ,కె తులసి, యం విశ్వనాదం గారు పాల్గొన్నారు.

## దేశం గర్వించే విదంగా ఆటలలో రాణించాలి




**గుంటూరు నవంబర్ 18(లక్ష్యం న్యూస్)::**
స్థానిక టి జె పి ఎస్ కళాశాల లో జూనియర్ ఇంటర్మీడియట్ సి ఇ సి గ్రూపులో విద్యనభ్యసిస్తున్న బి రోచిస్మతి నవంబర్ 14-16 తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి మహిళా వెయిట్ లిఫ్టింగ్ 77 కిలోల కేటగిరిలో సబ్ జూనియర్ లో గోల్డ్ మెడల్, జూనియర్ లో సిల్వర్ మెడల్, అదే విదంగా స్కూల్ గేమ్స్ పెడరేషన్ వారు శ్రీకాకుళం లో నిర్వహించిన అండర్ 17 బాలుర విభాగం లో ఎస్ కె అకియర్ అహమ్మద్ (ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సి ఇ సి) మొదటి స్థానం సాధించి గోల్డ్ మేడల్ కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. అంతే కాకుండా డిసెంబర్ రెండవ వారం లో మహారాష్ట్ర లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు రోచిస్మతి, అదే విదంగా మధ్య ప్రదేశ్ లో వచ్చే నెల చివరి వారం లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు అకియర్ అహమ్మద్ ఎంపికైయ్యారని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలలో రానిస్తున్న విద్యార్థులను కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ శ్రీ కె వి బ్రహ్మాం అభినందనలు తెలియచేశారు. వీరు మాట్లాడుతూ మన దేశం గర్వించే విధంగా క్రీడలలో రానించాలని చెప్పారు. జాతీయ స్థాయిలో రాణించి దేశానికి, కళాశాలకు, తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. పి జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ అనితా దేవి,వ్యాయామ అధ్యాపకులు టి వాసుదేవర రావు, ఇంటర్మీడియట్ ఇంచార్జ్ శ్రీ జి సురేష్ కుమార్ మరియు ఇతర అధ్యాపకులు,విద్యార్థులు అభినందనలు తెలియచేశారు

## అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేసి
### మాకు న్యాయం చేయండి



**పెదకాకాని నవంబర్ 18. లక్ష్యం న్యూస్:**
: చనిపోయిన వ్యక్తి బ్రతికి ఉన్నట్లు చిత్రీకరించి అక్రమ రిజిస్ట్రేషన్ కు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని అక్రమ రిజిస్ట్రేషన్ ను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని పెదకాకాని గ్రామానికి చెందిన దానబోయిన ఆంజనేయులు వారి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు ఈ మేరకు పెదకాకాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే దానబోయిన ఆంజనేయులు తండ్రి దానబోయిన వెంకయ్య స్వార్జితముగా ది.30-06-1956వ తేదీన గుంటూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు నందు ద.నెం. 1937/1956 రుగా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు రీత్యా సంక్రమించిన ఆస్తి పెదకాకాని మండలం, పెదకాకాని గ్రామ సర్వే నెం.669 నందు య.1-00 సెంట్లుగా ఉన్నది. ఈ భూమిని దానబోయిన వెంకయ్య దానబోయిన ఆంజనేయులు 26-04-1993వ తేదీన గుంటూరు లాలాపేట కు చెందిన గొట్టం కోటయ్య కుమారుడు గొట్టం వెంకటేశ్వరరావు నకు జనరల్ పవర్ఆఫ్ అటార్నీ యివ్వడం జరిగినది. దీంతో గొట్టం వెంకటేశ్వరరావు సదరు పొలమును రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లుగా విభజించి నివాసయోగ్య స్థలాలుగా అభివృద్ధి పరచకుండానే ప్లాట్లను అమ్మి రాబడిన సొమ్మును దానబోయిన వెంకయ్యకు దానబోయిన ఆంజనేయులకు యివ్వకుండా తన స్వార్ధానికే ఉపయోగించుకున్నాడని పేర్కొన్నారు ఈ విషయంపై దానబోయిన వెంకయ్య పలుమార్లు గొట్టం వెంకటేశ్వరరావుతో గొడవపడటం జరిగినట్లు తెలిపారు కాని గొట్టం వెంకటేశ్వరరావు ఇవేమి పట్టించుకోకుండా ప్లాట్లు అమ్ముకోవడం జరిగిందని తెలిపారు ది.26-04-1993వ తేది నుండి సదరు భూమి దానబోయిన వెంకయ్య కుటుంబం ఆధీనంలో ఉన్నట్లు తెలిపారు 15-10-2000వ తేదీన దానబోయిన వెంకయ్య మరణించినట్లు తెలిపారు ఆయన తదనంతరం ఆయన కొడుకుగా దానబోయిన ఆంజనేయులు తో పాటు కుటుంబ సభ్యులందరికీ వారసత్వంగా రాబడిన భూమిని సాగుచేసుకొనుచూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు . జి.పి.ఏ. చేసినటువంటి దానబోయిన వెంకయ్య మరణానంతరం జి.పి.ఏ ఒడంబడిక రద్దు కాబడుట వలన గొట్టం వెంకటేశ్వరరావుకి మా కుటుంబ స్వాధీనములో గల భూమికి ఎటువంటి సంబంధం లేదని తెలిపారు . అయితే గొట్టం వెంకటేశ్వరరావు ది.02-06-2023వ తేదీన భట్టిప్రోలు సబ్ రిజిస్ట్రారు ఆఫీసు నందు ద.నెం.1268/2023, 1269/2023, 1270/2023 ర్లుగా తప్పుడు పద్ధతి ద్వారా తప్పుడు విధానముతో 15-10-2000వ తేదీన మరణించిన దానబోయిన వెంకయ్య 2023లో జీవించియున్నట్లుగా చిత్రీకరించి కొంత భూమిని విక్రయించడం జరిగిందన్నారు ఈ విధముగా 23 సంవత్సరాల తరువాత తప్పుడు విధాన పద్ధతితో గొట్టం వెంకటేశ్వరరావు రాచవరపు లింగయ్య కుమారుడు రాచవరపు రవికి స్థలమును విక్రయించడం జరిగిందని తెలిపారు ఇటీవల ఆంజనేయులు తన పొలంలో పశువులను మేపుతుండగా గొట్టం వెంకటేశ్వరరావు, రాచవరపు రవి ఇరువురు వచ్చి పొలము ఖాళీ చేయమని దౌర్జన్యము చేస్తూ పలురకాలుగా దుర్భాషలాడి పొలములో నుండి వెల్లగొట్టడానికి ప్రయత్నించినట్లు తెలిపారు ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి అక్రమ రిజిస్ట్రేషన్ను రద్దు పరచి తమకు న్యాయం చేయవలసిందిగా దానబోయిన ఆంజనేయులు కోరారు ఈ మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీకి పెదకాకాని తహసిల్దార్ కు పెదకాకాని ఎస్హెచ్ ఓ కు పెదకాకాని సబ్ రిజిస్ట్రార్కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన
## పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి.



**పాతపట్నం: నవంబర్ 18 లక్ష్యం న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మరియు వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారిని, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి గారు ఈరోజు తాడేపల్లిలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని పలు ముఖ్యమైన అంశాలు, ప్రజల సమస్యలు, అలాగే వైఎస్ఆర్సీపీ పార్టీ సంస్థాగత పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యలు, పార్టీని బలోపేతం చేసే దిశగా నియోజకవర్గ స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా చర్చించారు.ముఖ్యంగా, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం మరియు వాటిపై తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణ చర్చించడం జరిగింది. ఈ ప్రజా ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు.ఈ సమావేశంలో రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు గారు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ గారు, మరియు శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలకులు కుంభా రవి బాబు కూడా పాల్గొన్నారు.

## జిల్లాను పచ్చదనంతో నింపి హరిత పల్నాడును ఆవిష్కృతం చేయాలి
## జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా




**నరసరావుపేట నవంబర్ 18 (లక్ష్యం న్యూస్)::**
జిల్లాను పచ్చదనంతో నింపి హరిత పల్నాడును ఆవిష్కృతం చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. వనం - మనం జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో అన్ని శాఖలు సమష్టిగా, సమన్వయంతో పనిచేయాలని అన్నారు. విద్యా సంస్థలు, ఇతర కార్యాలయాలు, ఖాళీ స్థలాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలు, వాటిని సాధించిన లక్ష్యాలుపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఉపాధి హామీలో మొక్కలు నాటుటకు కార్యాచరణ సమర్పించాలని అన్నారు. సదరు మీటింగ్ నందు 2024-2025 సం సామాజిక అటవీ శాఖ పల్నాడు జిల్లా వారు నరేగా, క్యాంప మరియు 09 ఎంపీ స్కీం ల యందు పెంచిన మొక్కల నర్సరీ వారీగా సమీక్షా సమావేశం జరిగింది. దానితో పాటు 2025-2026 నుండీ 2029-2030 వరకు 5 సం నర్సరీ పెంచుటకు అటవీశాఖ. హార్టికల్చర్, సేరికల్చర్, పీడీ డ్వామా, ఐటీసీ, పాఠశాలలు, ఎన్జిఓ లు ఇతర ఏజెన్సీ ల ద్వారా మొక్కలు పెంచుటకు మరియు జిల్లా లో హరిత శాతాన్ని పెంచుటకు యాక్షన్ ప్లాన్ తయారు చేయటమైనది. సదరు కార్యక్రమం నందు క్రిష్ణప్రియ ఐఎఫ్ఎస్, డిఎఫ్ఓ(టేర్రిటోరీయల్) కే.అశోక్ కుమార్(డిసిఎఫ్) డిఎఫ్ఓ సోషల్ ఫారిస్టారీ పల్నాడు, ఆర్డిఓ, సత్తెనపల్లి, హార్టికల్చర్, సీరికల్చర్, డ్వామా, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాలయాలకు పెట్టింది పేరు బాపట్ల జిల్లా
## విద్యావనరులు సక్రమంగా వినియోగించుకోవాలి







**బాపట్ల నవంబర్ 18(లక్ష్యం న్యూస్)**
చదువుతున్న ప్రతి విద్యార్థి తమ ప్రాంత పరిధిలో ఉన్న విద్యా వనరులను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని యువ శాస్త్రవేత్త మొహమ్మద్ ముజరుద్దీన్ బేగ్ అన్నారు.పట్టు పురుగుల పరిశోధనలో నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టినందుకు జపాన్ దేశం యువ శాస్త్రవేత్త ప్రధానం చేసినందుకు హైవెండ్ హైస్కూల్ ఆధ్వర్యంలో మొహమ్మద్ ముజరుద్దీన్ బేగ్ ను మంగళవారం హైవెండ్ హైస్కూల్ ఎండి సాయి మహేంద్రబాబు దుశ్శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముజరుద్దీన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయాలతో ఉత్తమ క్రమ శిక్షణతో విద్యను అభ్యసించాలన్నారు.విద్యార్థులు ఏ దేశాలలో విద్యను అభ్యసించినప్పటికి మాతృ దేశానికి అవసరమైన నూతన ఆవిష్కరణలను అందించాలన్నారు.విద్యా రంగంలో పలు కీలక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి మోహిద్దీన్ బేగ్, హైవెండ్ హైస్కూల్ ఎండీ సాయి మహేంద్రబాబు,ఛైర్మన్ పెదమల్లు ఉదయచంద్రరావు, ఉపాధ్యాయులు రఫీ,షర్మిల బేగం,రాజ్యలక్ష్మి, షబీనా, ఫరీద,హిమబిందు,జరీనా తదితరులు పాల్గొన్నారు.

## మందపాటిని మర్యాదపూర్వకం కలిసిన
### జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్




**పెదకాకాని, నవంబర్18. లక్ష్యం న్యూస్:**
వైఎస్ఆర్సిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ మందపాటి శేషగిరిరావును మంగళవారం వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గద్దల ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పవిస్తాలను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.